నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప అన్నమయ్య
పేజీలు 8
గురువారం | 5 ఫిబ్రవరి 2026






# రూ.2.80 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

పిఎన్ కాలనీలో పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మంత్రి

తిరుమల రాయకుట్ట సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి దంపతులు

- జల జీవన్ మిషన్తో నాలుగు మండలాలకు తాగునీరు
- మార్చిలో మోడల్ స్కూల్ భవనానికి శంకుస్థాపన
- 220 కిలో వాట్స్ తో విద్యుత్ సబ్ స్టేషన్
- రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**సంబేపల్లి మేజర్ న్యూస్:**రెండు కోట్ల 80 లక్షల రూపాయల పంచాయతీ రాజ్ నిధులతో సంబేపల్లి మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినట్లు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలో పిఎన్ కాలనీ, అడవికమ్మపల్లి, సదిపిరి వాండ్లపల్లి పంచాయతీ భవనాలు, తిరుమలరాయ గుట్ట, చెరువు ముందర పల్లి గ్రామాలకు సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. తిరుమల రాయి గుట్ట వెంకటేశ్వర స్వామి సన్నిధిలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మౌర్యా రెడ్డిలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిఎన్ కాలనీలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మండలంలోని పెద్ద బిడికి, సద్దిపిరవాండ్లపల్లి, అడవి కమ్మపల్లి, పిఎన్ కాలనీ గ్రామాల పంచాయతీ భవనాల నిర్మాణం కొరకు కోటి 28 లక్షల రూపాయల నిధుల మంజూరు చేయడం జరిగిందన్నారు. సంబేపల్లి చిన్నమండెం మండలాలలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన వెంకటేశ్వర స్వామి కొలువైన తిరుమల రాయగుట్టకు పంచాయతీరాజ్ నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి 75 లక్షలు నిధులు మంజూరుతో శంకుస్థాపన చేశామన్నారు. శెట్టిపల్లి గ్రామం దిగువ హరిజనవాడలోని 15 లక్షల రూపాయలతో పూర్తి అయిన సిమెంట్ రోడ్డును ప్రారంభించామన్నారు. చెరువు ముందల పల్లెలో 55 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లను వేస్తున్నట్లు తెలిపారు. గత వేసవిలో రాయచోటి నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలోనూ తాగునీటి బోర్లు వేశామన్నారు. ఈ ఏడాది వేసవిలో ముందు జాగ్రత్తగా నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి బోర్లు రిపేర్ చేయడం ప్రజల నుండి అర్జీలు స్వీకరించి బోర్లు వేయడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జలజీవన్ మిషన్లో భాగంగా వెలిగల్లు ప్రాజెక్టు నుండి

మిగతా 2లో



# రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డే

-రాయలసీమ కు నీళ్లు అందించిన ఘనత టీడీపీ దే
-నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** అధికారంలో ఉన్న గత ఐదు సంవత్సరాలు, అవినీతికే ప్రాధాన్యత ఇస్తూ రాయలసీమను పట్టించుకోని జగన్ రెడ్డి నేడు దొంగ దీక్షలు చేస్తున్నారని,అసలు సిసలైన రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డే అని చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.బుధవారం నాడు స్థానిక ఒంటిమిట్ట నందు విలేకరుల సమావేశం నిర్వహించి జగన్ రెడ్డి దొంగ దీక్షలపై చమర్తి జగన్ మోహన్ రాజు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 190 రోజుల్లోనే దాదాపు 6 లక్షల ఎకరాలకు తాగునీరు అందించే సాగునీరు అందించే హంద్రీనీవాను పూర్తిచేశామని, నేడు రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులు చెరువులు కళకళలాడుతున్నాయని తెలియజేశారు.అంతేకాకుండా రాయలసీమలో కరువే

మిగతా 2లో

# ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి

**కడప, రిమ్స్ మేజర్ న్యూస్:** కడప జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మరో లంచగొండి అధికారిని పట్టుకున్నారు. కడప రిమ్స్ ఆసుపత్రిలో బుధవారం ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. సదరం సర్టిఫికెట్ మంజూరు చేయడానికి రూ.30 వేల లంచం తీసుకుంటున్న సమయంలో ఇద్దరు ఉద్యోగులను ఏసీబీ అధికారులు రెడ్హ్యాండెడ్గా పట్టుకున్నారు. లంచం కోరినట్లు ఫిర్యాదు అందడంతో ముందస్తు ప్రణాళిక ప్రకారం అధికారులు ఉచ్చుపన్నినట్లు సమాచారం. ఈ ఘటనలో సదరం వింగ్ సూపరింటెండెంట్ సుబ్బయ్య, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశులు ఏసీబీకి చిక్కారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ దాడులతో రిమ్స్లో కలకలం రేగింది. అధికారులు సంబంధిత పత్రాలు స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టారు.








# రాయలసీమ ప్రాజెక్టులను విస్మరించింది జగనే

- ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాయలసీమ ప్రాజెక్టులను విస్మరించారని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 2019 -- 24 మధ్య ముఖ్యమంత్రి గా వున్న జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధిని, రాయలసీమ లో సాగునీటి ప్రాజెక్టులను అటకెక్కించారని విమర్శించారు. కానీ ప్రస్తుతం దాదాపు 20 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ఇంతవరకు అభివృద్ధి చేయడం లేదని, సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోవడం దారుణమని మాట్లాడటం సరికాదన్నారు. అనుమతులు లేని ప్రాజెక్టులను చేపట్టి పనులు పూర్తి చేయలేని అసమర్థుడు జగన్ అన్నారు. గత ప్రభుత్వం లో పలుమార్లు వాయిదా వేస్తూ వచ్చిన పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం త్వరలోనే పూర్తి చేయనుందని వివరించారు. అంతేకాక ప్రస్తుతం ప్రతి నీటి ప్రాజెకులో నేడు నీరు పుష్కలంగా వున్నాయని, పలుచోట్ల రైతులు

మిగతా 2లో

# ఏప్రిల్ నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్

### - బిసి విభాగం యువనేత డక్కారమేష్



**వేంపల్లె మేజర్ న్యూస్:** వచ్చే ఏప్రిల్ మాసం నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ హామీ పథకం అమల్లోకి వచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం యువనేత డక్కారమేష్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మరమగ్గాలకు 500 యూనిట్లు, మగ్గాలకు 200 యూనిట్లు వరకు ఉచితంగా వినియోగించు కోవచ్చుని వెల్లడించారు. ప్రస్తుతం 100 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ అమలవుతున్నట్లు తెలిపారు. ఈ ఉచిత విద్యుత్ వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 1,03,534 చేనేత కుటుంబాలకు లబ్ది చేకూరుతుందన్నారు. చేనేత కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమైనట్లు అన్నారు. అంతేకాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పించే దిశగా అడుగులు వేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో బీసిల సంక్షేమానికి, అభివృద్ధికీ ఇంఛార్జీ బిటెక్ రవి ఎనలేని కృషి చేస్తున్నారని వివరించారు.

# డ్రోన్ సహాయంతో పొలతల వీక్షణ



**పెండ్లిమర్రి, మేజర్ న్యూస్:** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పొలతలలో దగ్గరలో ఉన్న మహా శివరాత్రి సందర్భంగా ఆలయ ఈవో, చైర్మన్ సమన్వయంతో భక్తుల సౌకర్యార్థశీ ఆయా శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులు బుధవారం నాడు హాజరై చేపట్టవలసిన చర్యలపై సమీక్షా సమావేశం జరిపారు.. ఈ సందర్భంగా పెండ్లిమర్రి ఎస్సై తులసి నాగప్రసాద్ డ్రోన్ కెమెరా సహాయంతో ఆలయ పరిసర ప్రాంతాల దృశ్యాలను చిత్రీకరించడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**చెన్నూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కడప--ఎర్రగుంట్ల మెయిన్ రోడ్డులోని



శాటిలైట్ సిటీ వద్ద ఉన్న పెట్రోల్ బంక్ సమీపంలో బుధవారం అర్ధరాత్రి సుమారు 1 గంట సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కడప రవీంద్రనగర్‌కు చెందిన సయ్యద్ ముబారక్ (17), తండ్రి రఫీ, మృతి చెందాడు.ముబారక్ తన స్నేహితుడు లతీఫ్‌తో కలిసి నమాజ్ కోసం మోటార్ సైకిల్ (ఏపీ 39 B U 9092)పై వెళ్తున్న సమయంలో వాహనాన్ని నియంత్రించలేక కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర రక్త గాయాలు అయ్యాయి.సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ఇద్దరినీ కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించగా, ముబారక్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. గాయపడిన లతీఫ్‌ను ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్చారు.ముబారక్ తండ్రి రఫీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చెన్నూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డే

**(మొదటి పేజీ తరువాయి)**లేకుండా నాడు అన్న ఎన్టీఆర్ చర్యలు ప్రారంభిస్తే,నేడు చంద్రబాబు దానిని సార్థకం చేశారని రాయలసీమలోని, తెలుగు గంగ,హంద్రీనీవా,గాలేరు – నగిరి,వెలుగోడు,కెసి కెనాల్,ఎస్ ఆర్ టి సి పలు ప్రాజెక్టుల వెనక ఎన్టీఆర్ చంద్రబాబుల సంకల్పం ఉందని చమర్తి గుర్తు చేశారు.నేడు రాయలసీమ లో ఎక్కడ చూసినా నీటి తో కళకళ గా కనిపిస్తుందని,పెద్ద పెద్ద పరిశ్రమలను ఏర్పాటు చేసిన ఘనత కూడా చంద్ర బాబు కి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ఒంటిమిట్ట ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ప్రాజెక్టులను విస్మరించింది జగనే

**(మొదటి పేజీ తరువాయి)**రెండు పంటలు వేసుకుంటున్నారని స్పష్టం చేశారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపుకు నిదర్శనమన్నారు. వైసీపీ నాయకులు ఫ్లెక్సీల విషయంలో అనవసర రాద్ధాంతం చేయడం తగదన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, కడప జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి జబీవుల్లా, టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, పల్లా శంకర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి పూలమాలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం



# రూ 2.80 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

**(మొదటి పేజీ తరువాయి)**రాయచోటి నియోజకవర్గంలోని 4 మండలాలకు తాగు నీరు ఇచ్చే హామీలో భాగంగా ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటు చేసి నీరు ఇచ్చేందుకు పనులు చురుకుగా కొనసాగుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత సంక్షేమ పథకాలలో భాగంగా పింఛన్ అన్నదాత సుఖీభవ తల్లికి వందనం సబ్సిడీ పరికరాలు ఎరువులు అందేలా ప్రభుత్వ అధికారులతో సమన్వయంతో పనిచేస్తున్నామన్నారు. సంబేపల్లి మండలంలో మోడల్ స్కూల్ భవనానికి స్థలం కేటాయించాలని కలెక్టర్కు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. వారంలో స్థలం కేటాయిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు. మార్చిలో మోడల్ స్కూల్ భవనానికి శంకుస్థాపన చేస్తామన్నారు. ఉమ్మడి అన్నమయ్య చిత్తూరు జిల్లాల లో 220 కిలో వాట్స్ విద్యుత్ సబ్స్టేషన్ మంజురవుతోందని అది సంబేపల్లి మండలంలో ఏర్పాటు అయ్యేలా ముఖ్యమంత్రిని, సీఎండీని కోరానన్నారు. అందుకు వారు సానుకూలంగా స్పందించారన్నారు. దీంతో సంబేపల్లి మండలంలో 220 కిలో వాట్స్ సబ్స్టేషన్ నిర్మాణం అయితే 25 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గ్రామాలలో సిసి రోడ్లు డ్రైనేజీ కాలవలు మంచినీటి సదుపాయం తదితర మౌలిక వసతులు కల్పించామన్నారు రాయచోటి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. రెవెన్యూ సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తాసిల్దార్ విఆర్ఓ లకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మల్లు నర్సారెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు వంగిమళ్ళ శివప్రసాద్ రెడ్డి నల్ల గంగమ్మ ఆలయ చైర్మన్ సుబ్బరాజు యాదవ్ తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి హౌసింగ్ అధికారులు పంచాయతీరాజ్ రెవిన్యూ శాఖ సిబ్బంది సర్పంచ్ మోహన్, మాజీ సర్పంచులు గోపాల్, గిడ్డయ్య,నారా ప్రభాకర్ నాయుడు ఎంపీటీసీ పొత్తూరి రవీంద్రనాయుడు, రామరాజు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మట్లి శ్రీనివాసులు నాయుడు టిడిపి నాయకులు కోటీశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రవీంద్రారెడ్డి, వేణుగోపాల్ నాయుడు,కొండమల్ల రామచంద్ర, బ్రహ్మానంద రెడ్డి, మల్లికార్జున రెడ్డి,సుబ్బారెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి,మాదం బసిరెడ్డి, మైనారిటీ నాయకుడు అబ్దుల్ మునాఫ్, మనోహర్ రెడ్డి ఉప సర్పంచ్ హేమంత్ టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీటి ప్రాజెక్టులపై ముసలి కన్నీరు కారుస్తున్న జగన్ డ్రామాలను ఎవరు విశ్వసించారు

### -టిడిపి సమన్వయకర్త రితిష్ రెడ్డి..

**బద్వేల్ మేజర్ న్యూస్:** రాయలసీమలోని ప్రాజెక్టులపై జగన్మోహన్ రెడ్డి ముసలి కన్నీరు కారుస్తూ టిడిపి ప్రభుత్వంలో రాయలసీమ అన్యాయం జరుగుతుందని విమర్శలను ప్రజలు విశ్వసించారని టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లలో 12 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టిన జగన్ రెడ్డి, రాయలసీమ ప్రాజెక్టులకు కేటాయించింది కేవలం 2000 కోట్లే. కేవలం మట్టి, ఇసుక దోపిడీపైనే శ్రద్ధ పెట్టిన వైసీపీ ప్రభుత్వం, సీమ ప్రాజెక్టులను గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రజలకు తెలిసిన



విషయమేనని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 19 నెలల్లోనే సీమ ప్రాజెక్టుల కోసం రైతుల సంక్షేమం కోసం8000 కోట్లు ఖర్చు చేసి, పనులను పరుగులు పెట్టిస్తోంది అని ఆయన తెలిపారు. సీమను 'రత్నాల సీమ'గా మార్చే బాధ్యతను కూటమకూటమి ప్రభుత్వం తీసుకుంది. జగన్ రెడ్డి రాయలసీమ ప్రాజెక్టులపైచేసే డ్రామాలను ప్రజలు ఎవరూ నమ్మరు అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్సి డ్యామ్ చైర్మన్ ఈగ రమణారెడ్డి పెద్ద చెరువు చిన్న తూము చైర్మన్ సురేంద్ర,టిడిపి నాయకులు సింగసాని బుజ్జి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ డే సందర్భంగా విద్యార్థులచే ర్యాలీ



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా రైల్వే కోడూరు స్థానిక కొత్త బజార్లో విస్డం సెంట్రల్ స్కూల్ ఆధ్వర్యంలో క్యాన్సర్ డే సందర్భంగా విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడం జరిగినది కరస్పాండెంట్ ప్రదీప్ మాట్లాడుతూ క్యాన్సర్ అనేది ఒక జబ్బు కాదని దానిని నయం చేసే మందులు అడ్వాన్స్ లో ఉన్నాయని దీనివలన ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని అంతేకాకుండా తమ యొక్క విద్యార్థులు అధ్యాపకులతో ఒక వినూత్నో ర్యాలీ నిర్వహించడం జరిగినదని కరస్పాండెంట్ డాక్టర్ ప్రదీప్, ప్రిన్సిపల్ ప్రియాంక, అడ్మిన్ డైరెక్టర్ మదన్, అక్కడ మీకు డైరెక్టర్ ముఖేష్ మరియు అధ్యాపకులు డ్రిల్ మాస్టర్ విద్యార్థులు మొదలగువారి కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని మీడియా వారికి తెలియజేశారు.





# ప్రభుత్వాసుపత్రి వైద్యుల నిర్లక్ష్యానికి చిన్నారి మృతి

**-హెచ్ఐవి పేరుతో చిన్నారి ప్రాణం పోవడానికి కారణమైన ప్రభుత్వ వైద్యులు...**

**-విచారణకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అధికారులు**



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని 350 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. నెల్లూరి లోకేష్ – రిజ్వానా దంపతులు 14-10-2020న సాధారణ ప్రసవం కోసం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. ఈ క్రమంలో ఆసుపత్రి సిబ్బంది రిజ్వానాకు రక్త పరీక్షలు నిర్వహించి, ఆమెకు హెచ్ఐవి పాజిటివ్గా తప్పుడు రిపోర్టు ఇచ్చినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. డాక్టర్లు ఇచ్చిన నివేదిక ఆధారంగా, హెచ్ఐవి ఉందని చెబుతూ ఆమెకు సంబంధించిన మందులు, ఒక ప్రత్యేక సిరప్‌ను వాడించినట్లు బాధితులు తెలిపారు. అనంతరం ఆమె ఒక శిశువుకు జన్మనిచ్చినప్పటికీ, ఆ బిడ్డ కొద్ది సమయంలోనే మృతి చెందిందని వాపోతున్నారు. డాక్టర్ల నిర్లక్ష్యం, తప్పుడు వైద్య నిర్ణయాల వల్లే తమ చిన్న పాపను కోల్పోయామని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఘటనపై అనుమానం వ్యక్తం చేసిన బాధితులు, బయట ప్రైవేట్ ల్యాబ్‌లో మరోసారి రక్త పరీక్షలు చేయించగా, హెచ్ఐవి లేదని రిపోర్టు రావడం సంచలనంగా మారింది. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇచ్చిన తప్పుడు హెచ్ఐవి రిపోర్టే తమ కుటుంబాన్ని నాశనం చేసిందని లోకేష్ -- రిజ్వానా దంపతులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ఐవి నిర్ధారణలో జరిగిన నిర్లక్ష్యంపై ఫిర్యాదు అందడంతో, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (ఏపిసాక్స్) అధికారులు రంగంలోకి దిగారు. ఇటీవలి కాలంలో వచ్చిన నిర్లక్ష్య ఆరోపణల నేపథ్యంలో ఏపిసాక్స్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఆసుపత్రిలో విచారణ ప్రారంభించారు. ఈ విచారణకు ఏపిసాక్స్ జాయింట్ డైరెక్టర్ అంకివీడు ప్రసాద్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ వర్మలు ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని, వైద్యులు, ల్యాబ్ సిబ్బంది నుంచి వివరాలు సేకరిస్తున్నారు. హెచ్ఐవి నిర్ధారణలో విధి విధానాలు పాటించారా? తప్పుడు రిపోర్టు ఎలా వచ్చిందన్న అంశాలపై లోతైన దర్యాప్తు కొనసాగుతోంది. డాక్టర్ల నిర్లక్ష్యంతో తప్పుడు హెచ్ఐవి రిపోర్టు ఇవ్వడంతోనే తమ బిడ్డ ప్రాణాలు కోల్పోయిందని బాధితులు న్యాయం కోరుతున్నారు. ఈ ఘటనపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఇప్పుడు సర్వత్రా ఆసక్తిగా మారింది.

# విద్యార్థులకు "అపార్"బహుళ ప్రయోజనం : ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్




**పెండ్లిమర్రి మేజర్ న్యూస్:** అపార్ క్రెడిట్ సీడింగ్‌పై ఒక రోజు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌లో వై.వి.యు. వి సి ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ,అపార్ తో విద్యార్థులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ నెంబర్ రిజిస్ట్రార్ (అపార్) క్రెడిట్ సీడింగ్ పై ఒక రోజు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ యోగి వేమన విశ్వవిద్యాలయంలోని అన్నమాచార్య సేనెట్ హాల్లో నిర్వహించారు. యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఉన్నత విద్యలో పారదర్శకత, విద్యా చలన శీలత, సమర్థవంతమైన విద్యా రికార్డు నిర్వహణను బలోపేతం చేయడంలో అపార్ అత్యంత ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు. అత్యంత ఉపయోగకరమైనది కావడం వల్లనే జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి)- 2020 డిజిటల్ అంకురార్పణలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, నేషనల్ అకడమిక్ డిపాజిటరీ, యు.జి.సి, న్యూఢిల్లీతో కలిసి వై.వి.యూ.ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ ప్రొఫెసర్ రత్న షీలా "వన్ నేషన్ వన్ ఐడి" చొరవ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఉన్నత విద్యా రంగంలో డిజిటల్ ఇండియా లక్ష్యాలను సాధించడంలో అపార్ అలానే సమర్థ ప్లాట్‌ఫారమ్‌ల కీలక పాత్రను నొక్కి చెప్పారు. యోగి వేమన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పద్మ పాల్గొని ప్రసంగిస్తూ డిజిటల్ పాలనను మెరుగుపరచడంలో , సంస్థాగత స్థాయిలో విద్యా సంస్కరణలను సజావుగా అమలు చేయడంలో ఇలాంటి వర్క్‌షాప్‌లు ఉపయోగపడతాయన్నారు. సాంకేతిక సెషన్లకు భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఎంఈఐటివై) డిజిటల్ ఇండియా కార్పొరేషన్, రిసోర్స్ పర్సన్, ప్రాంతీయ సమన్వయకర్త రవి పాండే మాట్లాడుతూ అపార్ కార్యాచరణ అంశాలను, దాని ఐదు ప్రధాన విభాగాల గురించి వివరించారు. డిజిటల్ కాన్వొకేషన్ వ్యవస్థను ప్రదర్శించారు. హాజరైన వారి మధ్య చర్చల నిర్వహించారు. విశ్వవిద్యాలయ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ విభాగాలు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశాయి. సీఈ ఆచార్య కేఎస్వి కృష్ణారావు, వి.సి.సంపత్ కుమార్ ,కడప, చిత్తూరు జిల్లాల స్వయంప్రతిపత్తి, అనుబంధ కళాశాలల నుంచి అధ్యాపకులు, అపార్ నోడల్ అధికారులు, పరీక్షల కంట్రోలర్లు, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు. శిక్షణార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు..

# లంకమల్లేశ్వర దేవస్థానాన్ని సందర్శించే భక్తులకుఇబ్బందుల లేకుండా చూడాలి





**బద్వేల్ మేజర్ న్యూస్:** బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని శ్రీ లంక మల్లేశ్వర దేవస్థానము నందుఈనెల 15న జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో, స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని లంక మల్లేశ్వర దేవస్థానం చైర్మన్ కు మధ్య టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి సూచనలు ఇచ్చారు. మహా శివరాత్రి సందర్భంగాశ్రీ లంకమల్లేశ్వర స్వామి ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు అవసరమైన తాగునీరు, విద్యుత్, వసతి మరియు రహదారుల ఏర్పాట్లను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టాలన్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే ప్రయాణికులు అసౌకర్యానికి గురికాకుండా రహదారుల వెంబడి ఉన్న పరిసర ప్రాంతాలలో అడ్డుగా ఉన్న రాళ్లను తొలగించాలని అదేవిధంగా సకాలంలో దేవస్థానానికి చేరుకునేలా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ డిఎం కు సూచనలు ఇచ్చామన్నారు. దేవస్థాన పరిసర ప్రాంతాలన్నీ క్షుణ్ణంగా పరిశీలించి ఎక్కడైనా భక్తులకు అసౌకర్యం కలిగేలా ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటిని వెంటనే భక్తులకుఅందుబాటులో వచ్చే విధంగాఅసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రమోహన్ రెడ్డి, తహసీల్దార్ ఉదయ భాస్కర్ రాజు, సిఐ కృష్ణయ్య, ఎఫ్.ఆర్.ఓ నయీమ్ అలీ, ఆర్టీసీ డిఎం ఎండోమెంట్ ఈవో రామలింగారెడ్డి నిరంజన్ లంకమల దేవస్థానం చైర్మన్, బీరం చంద్రశేఖర్ రెడ్డి బద్వేల్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండల క్లస్టర్ ఇంచార్జ్ బిజీవేముల రామచంద్రారెడ్డి ఎల్ఎస్పి డ్యామ్ చైర్మన్ ఈగ వెంకటరమణారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు (టి.వి.ఎస్) బసిరెడ్డి రవి కుమార్ రెడ్డి బోవిల అమర్నాథ్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నరసింహనాయుడు సుధాకర్ రెడ్డి తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి బిజివేముల మహేంద్రారెడ్డి రైల్వే కాంట్రాక్టర్ మే రెడ్డి శ్రీనివాస్లు రెడ్డి, రైల్వే కాంట్రాక్టర్ పోకల మల్లేశ్వర్ రెడ్డి బీరం సాంబశివరెడ్డి మన్యం రామకృష్ణారెడ్డి బైసాని రామసుబ్బారెడ్డి బైసన్ నాగరాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన భోజనం అందించాలి..!

**- పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, చౌక దుకాణాలు తనిఖీ**

**- రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ సీవీ ప్రతాప్ రెడ్డి**

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టల్ లలో విద్యార్థులకు మెరుగైన భోజనం అందించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చింతా విజయ ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం దువ్వూరు మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బీసీ హాస్టల్,దువ్వూరు కాలనీ లోని అంగన్వాడి సెంటర్లు దువ్వూరు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, ప్రభుత్వ చౌక దుకాణంను ఆయన తనిఖీ నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో మధ్యాహ్నం భోజనంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు అందించే భోజనం నాణ్యతగా మంచి రుచికరంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రతిరోజూ తాజా కూరగాయలతో వంటలు బాగా వండి పిల్లలకు పెట్టాలని ఆయన సూచించారు. అందులో ఏమాత్రం నాణ్యత లోపించినా వాటి విషయాలను ప్రభుత్వం దృష్టికి వస్తే వెంటనే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మెనూ ప్రకారం ప్రతి ఒక్కరికి భోజనం అందేలా చూడాలన్నారు. విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు అన్ని పాఠశాలను పరిశీలించి ఏవైనా లోపాలుంటే సరి చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ చౌక దుకాణాన్ని పరిశీలించి అక్కడి సరుకులను తనిఖీ చేశారు. డీలర్ కు ఆయన సూచిస్తూ రేషన్ వినియోగదారులకు సక్రమంగా సరుకులు అందించి అవి నాణ్యతగా ఉన్నాయో లేదో చూసుకోవాలని ఆయన పేర్కొన్నారు. తహశీల్దార్ సంజీవరెడ్డి తో ఆయన మాట్లాడుతూ సరుకుల విషయంలో ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని అన్ని ప్రభుత్వ చౌక దుకాణాల ద్వారా ప్రజలకు సకాలంలో నాణ్యమైన సరుకులు అందించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సంజీవరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్,విఆర్వో మునిస్వామి,,కస్తూర్బా బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వరి, పిడి రమాదేవి, సీడీపీఓ ముంతాజ్ బేగం, అంగన్వాడి సూపర్వైజర్లు వరలక్ష్మి, సౌజన్య, కళావతి, అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.






**పొరుగు సేవల ఉద్యోగ ప్రకటన**

**కడప జిల్లా నందు పొరుగు సేవల పద్ధతిలో పనిచేయుటకు ఈ కింద తెలిపిన సిబ్బంది కావలెను**

1) 132 KVSS Balapanur
High Skilled : Diploma in Electrical Engineering Roster: OC (PH(W)(VH)
2) 132 KVSS BCL
SKILLED : ITI Electrical Roster: Bc-E (W)

**నిబంధనలు: 1 వయస్సు 18 నుండి 35 సంవత్సరములు (ప్రకటనతేదీ దినము వరకు ).**
**2. అభ్యర్థులను పూర్తిగా మెరిట్ ఆధారంగా తీసుకొనబడును.**
**3). అభ్యర్థులను మండల, రెవెన్యూ డివిజన్, జిల్లా ప్రాతిపదికన ప్రాధాన్యత క్రమంలో పరిగణించబడును.**
**4). అభ్యర్థులు 132 కెవి విద్యుత్ ఉపకేంద్రము నందు ఏ మేరకు విధులు నిర్వర్తించగలరు అన్న నిర్ణయం తీసుకొనుటకు మరియు వారిని ఎంపిక చేయుటకు లేదా తిరస్కరించుటకు గాని కాంట్రాక్టర్ వారికి పూర్తి అధికారం ఉండును.**
**5). పైన తెలిపిన ఖాళీలు తాత్కాలికం మాత్రమే వాటిని భర్తీ చేయుటకు గాని, మార్పు చేయుటకు గాని పూర్తి రద్దు చేయటం గాని అధికారం ఉండును.**
**6). అభ్యర్థులు వారి బయోడేటా తమ ధ్రువీకరించిన విద్యార్హత పత్రాలతో పాటు ఆధార్ కార్డు తమ సంబంధిత తాసిల్దారు వారిచే 6 నెలల్లోపు జారీ చేయబడిన కుల మరియు నివాస ధ్రువీకరణ పత్రాలు జత చేయవలెను.**
**7) కవరు పైన ఏ ఉద్యోగమునకు ఏ విద్యుత్ ఉపకేంద్రమునకు దరఖాస్తు చేస్తున్నారో కనబరుస్తూ షీల్డ్ కవర్ ద్వారా,** THE CIRCLE INSPECTOR, A.P.T.S. Office of the, SE/Operation/A.P.S.P.D.C.L., Kadapa 516002 A.P.

**13-02-2026వ తేదీ మధ్యాహ్నం 2 గంటల లోపల దరఖాస్తులు చేరవలెను సమయం దాటి వచ్చిన వాటినీ ఎటువంటి పరిస్థితిలో స్వీకరించబడవు.**

ముఖ్య గమనిక: సర్టిఫికెట్లు జతపరచని, పై నిబంధనలు పాటించని వారి దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లో స్వీకరించబడవు.

**మేనేజింగ్ డైరెక్టర్, SN Constructions, Kadapa**

# యూరియా కొరత రైతులపై తీవ్ర ప్రభావం

■ సకాలంలో యూరియా అందకపోతే దిగుబడులు తగ్గుతాయి ■ రైతాంగాన్ని ఆదుకోవాలని అధికారులకు వినతిపత్రం ■ వైయస్సార్‌సీపీ నాయకులు రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి



**కడప మేజర్ న్యూస్ :** వైయస్సార్ కడప జిల్లాలో యూరియా ఎరువు తీవ్ర కొరత కారణంగా రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతోందని వైయస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి అన్నారు, పంటల కీలక దశలో యూరియా అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు పొలాల్లోకి వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, మంగళవారం సాయంత్రం కడప కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌ను కలిసేందుకు వెళ్లిన రెడ్డెం వెంకటసుబ్బారెడ్డికి కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) ఎం. విశ్వేశ్వర నాయుడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డా. బి. చంద్ర నాయక్‌లను కలిసి వినతి పత్రం సమర్పించారు, అనంతరం విలేకరులతో రెడ్డెం మాట్లాడుతూ యూరియా కొరతపై రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు, యూరియా అనేది రైతులకు అత్యంత కీలకమైన ఎరువు. ముఖ్యంగా వరి, పత్తి, మిరప, వేరుశెనగ వంటి పంటలకు సరైన దశలో యూరియా వేయకపోతే దిగుబడులు తీవ్రంగా తగ్గిపోతాయి, ఇప్పటికే విత్తనాలు, కూలీల ఖర్చులు భరించి రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు, ఈ సమయంలో యూరియా దొరకకపోవడం రైతులపై మరింత భారంగా మారిందని అన్నారు, జిల్లాలో అనేక మండలాల్లో రైతులు యూరియా కోసం డీలర్ షాపుల చుట్టూ తిరుగుతున్నారని, కొన్ని చోట్ల బ్లాక్ మార్కెటింగ్ జరుగుతోందన్న ఆరోపణలు కూడా వస్తున్నాయని ఆయన తెలిపారు, సకాలంలో సరఫరా లేకపోవడంతో రైతులు పంటలకు అవసరమైన పోషకాలు అందించలేకపో తున్నారని, దీని ప్రభావం నేరుగా దిగుబడులు, రైతుల ఆదాయంపై పడుతుందన్నారు, యూరియా కొరత సమస్యను వెంటనే పరిష్కరించకపోతే రైతులు తీవ్ర నష్టాలనుచవిచూడాల్సివస్తుందని జిల్లాకు అవసరమైనంత యూరియాను తక్షణమే కేటాయించి, ప్రతి రైతుకు సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని, డీలర్ల వద్ద నిల్వలపై కఠినంగా పర్యవేక్షణ జరపాలని అధికారులను కోరారు, ఈ సమస్యను జిల్లా కలెక్టర్‌తో పాటు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేయగా, డీఆర్వో మరియు జిల్లా వ్యవసాయ అధికారి సానుకూలంగా స్పందించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా సరఫరా మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటామనిహామీఇచ్చినట్లు రెడ్డెం వెంకటసుబ్బారెడ్డితెలిపారు,ఈ కార్యక్రమంలో వైయస్సార్‌సీపీ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్‌రెడ్డెంచంద్రశేఖర్‌రెడ్డి,వైయస్సార్‌సీపీ ఖాజీపేట మండలయువతఅధ్యక్షుడుముత్తూరురమణ, చెముళ్ల పల్లె సర్పంచ్ ములపాకు బుజ్జి, ఏటూరు మాజీ సర్పంచ్ ఏనుగు గోపాల్ రెడ్డి, మండల నేతలు మల్లెంవెంకటరామిరెడ్డి, పాలగిరి వెంకటసుబ్బారెడ్డి, ఇండ్ల వెంకటరెడ్డి, రామా శివప్రసాద్ రెడ్డి, చాగం రెడ్డి మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



## మంత్రి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ కమిషనర్ బి.రమాదేవి



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లిరాంప్రసాద్‌రెడ్డినిబుధవారంచిన్నమండెం మండలం బోరెడ్డిగారి పల్లెలోని మంత్రి నివాసం నందు బి.కొత్తకోట మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలుస్వీకరించిన బి.రమాదేవి మంత్రిలకు పూల బొకే అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బి.కొత్తకోటమున్సిపాలిటీఅభివృద్ధికికృషిచేయాలనిఆమెకు సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో సన్మానించారు.

## పోరుమామిళ్ల నూతన ఎస్సైగా హనుమంతు



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల మండల నూతన ఎస్సైగా హనుమంతు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఎర్రగుంట్ల పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ప్రస్తుతంఇక్కడపనిచేస్తున్న ఆర్‌వి కొండారెడ్డి బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅసాంఘిక కార్యకలా పాలపై చట్టపరమైనచర్యలు తీసుకుంటామన్నారు.

## కస్తూర్బా విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ

– డాక్టర్ సురేష్ బాబు,డాక్టర్ హేమలత



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిది లోని పుల్లారెడ్డి పేట కస్తూరి బా గాంధీ బాలికల హైస్కూల్ నందు 42 మంది విద్యార్థినిలకు కంటి అద్దాలు బుధవారం ఉచితముగా ఇవ్వడమైనది. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ హేమలత మరియు ఆఫ్తాలామిక్ ఆఫీసర్ జి. చంద్రమౌళి మాట్లాడుతూ జాతీయ అందత్వ నివారణ లో భాగంగా విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికీ కంటి అద్దాలు ఇస్తున్నట్లు తెలిపారు కంటి ఆరోగ్యశీ పట్ల విధ్యా ర్థులు జాగ్రత్తలు తీసుకోవాలి అని మంచి పౌ స్టిహారము తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎమ్. మల్లేశ్వరి, ఏ ఎన్ ఎం మాధవి లత,ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రావణి , ఏ ఎన్ ఎం చెన్నకృష్ణమ్మ, ఆశాకార్య కర్త పద్మావతి పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**పోరుమామిళ్ళ మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, టేకూరు పేట హైస్కూల్లో చదువుతున్న 96 మంది విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు వ్రాయడానికి అవసరమైన అట్టలు, పెన్నులు, పెన్సిల్లు వంటి సేష్టనరి, పౌచ్ లను బుధవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవ సలహాదారులు రాజోలి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నతమైన స్ధానాన్ని చేరుకోవడానికి పదో తరగతినే కీలక మెట్టు అని, మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, ప్రతినిధులు పి. శ్రీనివాస రెడ్డి, జయరాం, హరి తదితరులు పాల్గొన్నారు



## ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా అవగాహన ర్యాలీ



**చెన్నూరు మేజర్‌న్యూస్:** ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా చెన్నూరు మండలంలో క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు క్యాన్సర్ లక్షణాలు, నివారణ చర్యలు, ముందస్తు పరీక్షల అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించారు. క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే పూర్తిగా నివారించవచ్చని వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా.వినయ్‌కుమార్‌రెడ్డి,అర్‌హెచ్‌టిసి డా. వెంకట సుబ్బయ్య,డా.రాజశేఖర్,సిహెచ్‌ఓలక్ష్మీదేవి,హెల్త్‌ఎడ్యుకేటర్ లక్ష్మీదేవి,వెంకటమ్మ,హెల్త్‌సూపర్‌వైజర్లుసుబ్బరామయ్య,మోహన్ రెడ్డి, షణ్ముగం, ఎంపీహెచ్‌ఈఓ వెంకట రమణ,పిహెచ్ ఎన్ వరదమ్మతో పాటు ఆరోగ్య సిబ్బంది,ఆశాకార్యకర్తలు,అర్ హెచ్‌టిసి హౌస్‌సర్జన్ డాక్టర్లు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ, ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమం

– విద్యార్థినులు ధైర్యంగా ఉండాలి – సీఐ భాస్కర్ రెడ్డి

**కడప మేజర్ న్యూస్ :** కడప నగరంలోని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో బుధవారం యాంటీ ర్యాగింగ్ కమిటీ మరియు ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో మహిళల రక్షణ మరియు ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి. భాస్కర్ రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. నజరీన్, సహదేవ రెడ్డి, శక్తి టీం సిబ్బంది బి. రాజారెడ్డి, షామిలి, ధనమ్మలు హాజరై విద్యార్థినులకు విలువైన సూచనలు, సలహాలు అందించారు, ఈ సందర్భంగా సీఐ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూమహిళచాలా శక్తివంతురాలని, ప్రాచీన కాలం నుంచే సమాజంలో మహిళలకు ప్రత్యేక గౌరవం ఉందని తెలిపారు, మహిళల గౌరవం, భద్రత కోసం పోలీసు యంత్రాంగం అనుక్షణం రక్షణగా ఉంటుందని చెప్పారు, మహిళలు పురుషుల నుండి ఎలాంటి ఇబ్బందులు, వేధింపులు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు, కళాశాలల్లో సీనియర్లు జూనియర్లను ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరమని, ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, విద్యార్థినులు చదువుపై దృష్టి పెట్టి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని, భావోద్వేగాలకు లోనై తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోకూడదని సూచించారు, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. నజరీన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఉండాలని, చదువు పూర్తి చేసి ఉద్యోగం సాధించిన తరువాత మాత్రమే ప్రేమ, వివాహ విషయాలపై ఆలోచించాలని సూచించారు, మహిళలు సమస్యలు ఎదుర్కొన్నప్పుడు నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేస్తే తక్షణమే స్పందించి చట్టపరమైన న్యాయం అందిస్తామని




తెలిపారు,శక్తి టీం సభ్యురాలు షామిలి మాట్లాడుతూ విద్యార్థి దశలో ప్రేమ వలలో పడకూడదని, చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎవరు అయినా తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తే వెంటనే తిరస్కరించాలని, వేధింపులు ఎక్కువైతే పోలీసులకు ఫిర్యాదు చేయాలని చెప్పారు, ఈ సందర్భంగా విద్యార్థినులందరికీ శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి, ఆపద సమయంలో దానిని ఎలాఉపయోగించాలోవివరించారు, ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. గురువిరెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి, డాక్టర్ పి. శశిదేవి, సుబ్బారెడ్డి, నాగవేణి, రవిశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## సంతానలేమి మహిళలకు స్వామివారి వడిబియ్యం పంపిణీ



**పుల్లంపేట మేజర్‌న్యూస్:** పుల్లంపేటలోని శ్రీ పర్వత వర్ధిన శాంతి లింగేశ్వర స్వామి దేవ స్థానంలో శ్రీ ఆదిలక్ష్మి చెంచులక్ష్మి సమేత లక్ష్మీ నరసింహ స్వామివారి కళ్యాణం అనంతరం నిర్వహించిన 16రోజుల ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం జరిగింది. పెంచలకోన పాదయాత్ర బృందం ఆధ్వర్యంలో కళ్యాణ సమయంలో అమ్మవార్లకు కట్టిన వడిబియ్యాన్ని సంతానలేమితో బాధపడుతున్న మహిళలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ప్రొద్దుటూరు, తిరుపతి, హైదరాబాదు, బెంగుళూరు తదితర ప్రాంతాల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరైవడిబియ్యం స్వీకరించారు ఈ కార్యక్రమంలో పుల్లంపేట పరిసరా ప్రాంతాలు భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోయినపల్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న యల్లటూరు

▪ తిరుమల శ్రీవారి లడ్డూలో అసలు నెయ్యే వాడలేదు ▪ రాజంపేట పార్లమెంట్ జనసేన ఇన్చార్జి యల్లటూరు



**రాజంపేట రూరల్ మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో రాజంపేట మండలం బోయినపల్లి లో ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని బుధవారం రాజంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం గా భావించే శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డులో కల్తీ నెయ్యి వాడి కోట్లాదిమంది భక్తుల మనోభావాలను వైసిపి ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీ శ్రీవారి లడ్డు ప్రసాదంలో అసలు నెయ్యే వాడలేదని సీట్ దర్యాప్తులో వెలుగు చూసిందన్నారు. 2019-2024 మధ్యకాలంలో వైసిపి పాలనలో తయారీ ముమ్మాటికీ కల్తీ నెయ్యి వాడినట్లు సిట్ అధికారులు నిర్ధారించారని సిట్ దర్యాప్తు,చార్జిషీట్‌ల ద్వారా నెయ్యి కల్తీ జరిగిందని, ఆ కల్తి నెయ్యితోనే స్వామివారి ప్రసాదాలు తయారుచేసినట్లు పట్టబయలైం దన్నారు. సుమారు 68 లక్షల కిలోల కల్తి నెయ్యితో దాదాపు 20 కోట్ల లడ్డులు తయారుచేసి శ్రీవారి భక్తులకు పంపిణీ చేయడం హిందూ మనోభావాలను దెబ్బ తీయడంతో పాటు మహా పాపాన్ని ఒడి కట్టుకున్నారన్నారు. ఈ కల్తి నెయ్యి వ్యవహారం నుండి ప్రజల నుండి దారి మళ్లించేందుకు అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తూ రాష్ట్రంలో అల్లర్లు సృష్టించాలని ఉద్దేశంతో వ్యవహరించడం తగదని హెచ్చరించారు. ఈ కల్తీ నెయ్యి ప్రాయ శ్చిత్తంగా ఈ వెంకటేశ్వర స్వామి దర్శిం చుకొని క్షమించమని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోజనసేన,టిడిపి , బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# గుండాల కోన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలపై అధికారులతో సమీక్ష

ఆర్డీవో బి. రామమోహన్



**చిట్వేలి, మేజర్ న్యూస్;** తిరుపతి జిల్లా డివిజన్ పరిధిలోని చిట్వేలి మండల పరిధిలో ఉన్న గుండాల కోనలో మహాశివరాత్రి, బ్రహ్మోత్సవాల సందర్భంగా మండల స్థాయి అధికారులతో తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం, తిరుపతి డివిజన్ ఆర్డీవో రామమోహన్, సమావేశం నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాట్లు అధికారులు నిర్వహించాల్సిన విధివిధానాలపై మండల స్థాయి అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14, 15, 16, తేదీలలో గుండాల కోనలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా జరగనున్న నేపథ్యం లో భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, పారిశుద్ధ్యం, జనరేట్ల ద్వారా విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు ట్రాఫిక్ నియంత్రణ శాంతిభద్రతలు, అటవీ ప్రాంతంలో భద్రతా చర్యలు వంటి వాటిపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భద్రతా చర్యలపై పటిష్టంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అన్ని శాఖల అధికారులు తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి గుండాల కోనలో జరిగే శివరాత్రి ఉత్సవాలు సజావుగా మరియు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించాలని అధికారులను ఆర్డిఓ కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ స్పందన, రైల్వే కోడూర్ రూరల్ సీఐ శ్రీనివాసులు,ఎంపీడీవో శ్రీనివాసులు, ఎస్సై వినోద్ కుమార్, అ టి విశాఖ అధికారిశ్రీనివాసులు, ఆలయచైర్మన్ బుంగటావుల రాజశేఖర్‌నాయుడు,ఆలయకమిటీ సభ్యులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు, ప్లాస్టిక్ రహిత ఆహారాలతో కాన్సర్ నియంత్రణ సాధ్యం

▪ డాక్టర్ సుకన్య ▪ కాన్సర్ రహిత సమాజం నిర్మిద్దాం ▪ ప్రిన్సిపల్ శ్రీనివాసులు




**పులివెందుల మేజర్‌న్యూస్:** పొగాకు, ప్లాస్టిక్ రహిత ఆహారాలతో కాన్సర్ నియంత్రణ సాధ్యం అని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రముఖ సర్జన్ వైద్యులు డాక్టర్ సుకన్య పేర్కొన్నారు. ప్రపంచ కాన్సర్ దినం సందర్భంగా పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1&2 మరియు స్నేహిత అమృతహస్తంసేవాసమితిల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థినిలకు కాన్సర్ పై అవగాహనా కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుకన్య మాట్లాడుతూ ప్రస్తుత కాలక్రమేణా మనిషి జీవన శైలి, ఆహారపు అలవాట్లు, వాతావరణ మార్పులు మానవాళి మనుగడపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి అని, పురుషులలోను, మహిళలలోనూ శరీరం లో వచ్చే కాన్సర్ ల రకాలను వివరించారు. అలాగే కాన్సర్ వచ్చే మార్గాలు, కాన్సర్ గుర్తించే పద్ధతులు, కాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కాన్సర్ నియంత్రణ మార్గాలనువివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాసులు మాట్లాడుతూ కాన్సర్ ప్రాణాంతకంగా మారుతోంది అని అందుకు కారణం మనం నిత్యం తీసుకునే జంక్ ఫుడ్, ఫాస్ట్ లే ప్రధాన కారణం అని మంచి ఆహా రపు అలవాట్లను అలవరచుకోవాలన్నారు. కాన్సర్ పైఅవగాహనతో కాన్సర్ రహిత సమాజం నిర్మిద్దాం అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బాలనారాయణ, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 ప్రోగ్రామ్‌అధికారులు డాక్టర్ శ్రీ నిత, శ్రీనివాసులు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# సరైన జీవన విధానం, సమతుల్య ఆహారంతో కాన్సర్‌ను నివారించవచ్చు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సరైన జీవన విధానం,సమతుల్య ఆహారం, క్రమమైన ఆరోగ్య పరీక్షల ద్వారా కాన్సర్‌ను చాలా వరకు నివారించవచ్చని ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గీత తెలిపారు. బుధవారంప్రపంచ కాన్సర్ దినోత్సవం సందర్భంగా స్థానిక లేపాక్షి డిగ్రీ కాలేజీ నందు అవగాహన సమావేశం మరియు ర్యాలీ జరిగినది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ కాన్సర్ దినోత్సవంనునిర్వహిస్తున్నామని, కాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, నివారణ చర్యలను ప్రోత్సహించడం, అలాగే ప్రారంభ దశలోనే గుర్తిస్తే కాన్సర్‌ను జయించవచ్చునే సందేశాన్ని విస్తృతంగా చేరవేయడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని, ప్రస్తుత జీవనశైలి, ఆహార అలవాట్లు, పొగతాగడం, మద్యం సేవనం, వ్యాయామ లోపం వంటి కారణాల వల్ల కాన్సర్ వ్యాధులు పెరుగుతున్నాయని, అయితే, సరైన జీవన విధానం, సమతుల్య ఆహారం, క్రమమైన ఆరోగ్య పరీక్షల ద్వారా కాన్సర్‌ను చాలా వరకు నివారించ వచ్చునని, ప్రారంభ దశలో కాన్సర్‌ను గుర్తిస్తే చికిత్స విజయవంతంగా జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అందువల్ల ప్రజలందరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, అనుమానాస్పద లక్షణాలుకనిపించినవెంటనేవైద్యులను సంప్రదించాలని,ఈప్రపంచకాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ కాన్సర్‌పై అవగాహన పెంపొందించుకుని, ఆరోగ్య కరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, కాన్సర్ బాధితులకు మానసిక ధైర్యం, సామాజిక సహకారం అందించి, ఆరోగ్యంగా వుండాలని, కాన్సర్ వ్యాధికి భయపడాల్సిన అవసరం లేదని, అవగాహన, నివారణ, సమయానికి చికిత్సే పరిష్కారం తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డా హిమబిందు, డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కాలేజీ డైరెక్టర్ రాఘవరెడ్డి, ప్రిన్సిపాల్ రామచంద్ర రెడ్డి, సి ఓ సుబ్బారెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సైలతో నేరాలపై సీఐ సమీక్ష

నేరాల నెలవారి రికార్డులను పరిశీలించిన సీఐ శ్రీనివాసులు



**చిట్వేలు,మేజర్‌న్యూస్;** నేరాలపై వాటి పురోగతి వంటి విషయాలను నెలవారీగా జరిగిన నేరాలపై రైల్వే కోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు , ఆయన పరిధిలోని పోలీస్ స్టేషన్లో ఎస్ఐలతో వారి రికార్డులను బుధవారం, పరిశీలించారు. నేరాలపై ఒక్కొక్క ఎస్సై వారి రికార్డును పూర్తిస్థాయిలో పరిశీలించారు.నెలవారి కేసుల పురోగతి నేరాలపై ఉన్న స్థితిగతులను రికార్డులనమోదు వంటి వాటిపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆయా స్టేషన్ల ఎస్సై రికార్డుల పరిశీలనలో పలు అంశాలను సీఐ వారికి సూచించారు. ఈసందర్భంగా రైల్వే కోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు, మాట్లాడుతూ నెలవారి రికార్డులను పరిశీలించడం జరిగిందన్నారు. నేరాలపై సమీక్ష నిర్వహించామని. ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ప్రతి నెల ఈ కార్యక్రమాన్ని రూరల్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లో ఎస్ఐలతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. చిట్వేలి పోలీస్ స్టేషన్లో ఎస్సైలతో కలిసి సమీక్ష నిర్వహించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి ఎస్సై వినోద్ కుమార్, పెనగలూరు ఎస్సై రఘురాం, పుల్లంపేట ఎస్సై చిన్న రెడ్డప్ప, ఓబులవారిపల్లి ఎస్సై మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లి హైస్కూలుకు కొప్పల ప్రభాకర్ రెడ్డి కంప్యూటర్ స్కానర్ వితరణ



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిది లోని బ్రాహ్మణపల్లి జిల్లాపరిషత్ హైస్కూలుకు గ్రామానికి చెందిన కొప్పల ప్రభాకర్ రెడ్డి కంప్యూటర్ కు సంబంధించిన స్కానర్ యంత్రాన్ని వితరణగా అందించారు. గత ఐదు దశాబ్దాల క్రితం బ్రాహ్మణపల్లె ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసించి, నేడు కర్ణాటక రాష్ట్రం హొస్పేటలో మైనింగ్ ఇండస్ట్రీ డైరెక్టర్ గా పనిచేస్తున్న కొప్పల ప్రభాకర్ రెడ్డి ఇటీవల మరణించిన తనతల్లి స్మారకార్థం, బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలకు తన వంతు చేయూతనదించారు. గతంలో కూడా కొప్పల కుటుంబీకులు పాఠశాలకు సంబంధించిన మౌలిక సదుపాయాల కల్పనకు తమవంతు సహాయ సహకారాలు అందించినట్లు, వారిసేవాస్ఫూర్తిని అభినందిస్తున్నట్లుపాఠశాలప్రధానోపాధ్యాయులుమార్తమ్మ తెలిపారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ లైబ్రేరియన్ మూలి వెంకటకృష్ణారెడ్డి, గ్రామస్తులు శ్రీనివాసరెడ్డి, శివారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆధునిక అరటి సాగు సాంకేతికతలపై అవగాహన

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె గ్రామంలో అరటి పరిశోధన కేంద్రం పులివెందుల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి రైతు సదస్సు ఆహ్వాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికిముఖ్యఅతిథులుగాఆర్టీ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త వి.ఎం.పి శివరామకృష్ణ ఉద్యానవన శాఖ అధికారి రాఘవేంద్రారెడ్డిలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పంటలలో వచ్చే వ్యాధులు వాటి నియంత్రణ వశీక యాజమాన్యం ఆధునిక సాగు సాంకేతికతలపై అవగాహనకల్పించడంజరిగిందన్నారు. విద్యార్థులు డ్రోన్ టెక్నాలజీ సేంద్రియ వ్యవసాయం ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టం, హైడ్రోఫోలిక్స్ ఆక్వా ఫోనిక్స్ వర్టికల్ గార్డెనింగ్ వంటి ఆధునిక వ్యవసాయ అంశాలపై ప్రదర్శన చేసి చూపించడంజరిగిందన్నారుఈప్రదర్శనలనురైతులువిశేషంగా ఆకట్టుకున్నాయన్నారు. రైతులు తమ సాగు అనుభవాలను విద్యార్థులతో పంచుకోవడం జరిగిందన్నారు రైతు సదస్సు రైతులు విద్యార్థులు మరియు శాస్త్రవేత్తల మధ్య పరస్పరఅవగాహననుపెంపొందించడంలో ఎలాంటి సమావేశాలు కీలకపాత్ర పోషిస్తాయి అన్నారు కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శిరీష మౌనిక పాల్గొన్నారు



# తోట శ్రీనివాస్ ధీరజ్‌ను ఆత్మీయంగా కలిసిన యల్లటూరు



**రాజంపేట రూరల్ మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ న్యాయవృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బిజెపి యువ నాయకులు తోట శ్రీనివాస ధీరజ్ ను రాజంపేట పార్లమెంట్ జనసేన ఇన్చార్జి వెల్లటూరు శ్రీనివాసరాజు ఆత్మీయంగా కలిశారు. తోట శ్రీనివాస్ ధీరజ్ ఆహ్వానం మేరకు వారి నివాసాన్ని సందర్శించిన యల్లటూరు శ్రీనివాసరాజుకు తోట శ్రీనివాస ధీరజ్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు గృహంలోకి వెళ్లి పలు అంశాలపై ఆత్మీయంగా చర్చించుకున్నారు. అనంతరం యల్లటూరు శ్రీనివాసరాజును తోట శ్రీనివాస్ ధీరజ్ సాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. తమ ఆహ్వానం రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన శ్రీనివాసరాజు తో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరు జనసేన నాయకులు పెడకాల సుధాకర్, బిజెపి రూరల్ ప్రధాన కార్యదర్శి తోటవెంకట్,జనసేననాయకులు,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కడప ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్** :కడప నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను కడప జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ బుధవారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగు పరచడానికి, ప్రజలకు మెరుగైన సేవలందించడానికి కృషి చేయాలని జిల్లా ఎస్.పి ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డికి సూచించారు. స్టేషన్ పరి సరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కేసులు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. సిఐకి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల సమన్వయంతో సరైన పార్కింగ్ స్థలను గుర్తించాలని సూచించారు. నగరంలో ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# మామిడి శ్రీనివాసులకు వైసిపి ఎమ్మెల్యే ఘన నివాళి



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్** ; ఒంటిమిట్ట మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు మామిడి శ్రీనివాసులు భౌతికకాయానికి రాజంపేట వైసీపీ ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఘన నివాళి సమర్పించారు. రాజకీయంగానే కాకుండా అందరితో కలిసి మెలిసి సంబంధాలు కలిగి ఉండేవారు అని రాజంపేట వైసిపి ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి అన్నారు. అలాగే వైసిపి సీనియర్ నాయకులు మాజీ గిడ్డంగుల శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసులు మంచి గుణగణాలు కలిగి అందరితో కలిసిమెలిసి ఉండేవారిని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు శివారెడ్డి. వేణుగోపాల్ రెడ్డి. సౌమిత్రి. టిడిపి సీనియర్ నాయకుడు. బొబ్బిలి రాయుడు. కట్ట సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చలసాన్ని అజయ్ కుమార్ విజయానికి కృషి చేద్దాం

**కమలాపురం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి ఇండియన్ అసోసియేషన్ ఐ ఏ ఎల్,రాష్ట్ర అధ్యక్షులు చలసాని అజయ్ కుమార్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఐఎఎల్ కడప జిల్లా అధ్యక్షులు సి సుబ్రహ్మణ్యం జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ మారుతీ రెడ్డి స్థానిక న్యాయవాదులను కోరారు బుధవారం వారుకమలాపురంలోనే జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఆవరణంలో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



బ్యాలెట్ పేపర్ నందు వరుస సంఖ్య నాలుగు ఉంటుందని దానికి ఎదురుగా ఓఎన్ఈగా రాయాలని వారు తెలిపారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారంకోసంఐఏఎల్ రాష్ట్ర అధ్యక్షులు చలసాని అజయ్ కుమార్ రాజీలేని పోరాటం చేస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు మీరు చలసాని అజయ్ కుమార్‌కి మొదటి ఓటు వేసి మీ బంధువులకు మీ స్నేహితులకు చెప్పి వేయించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఐఏఎల్ జిల్లా నాయకులవెంకటరమణఅక్బర్ఆలీఖాన్ కమలాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుష్పరాజు న్యాయవాదులు ప్రశాంత్ రెడ్డి వెంకట శివ చాంద్ బాషానాగభూషణంరెడ్డిఏఐఎస్ఎఫ్‌మాజీ నాయకులున్యాయవాది మహేష్ మహిళా న్యాయవాదులు జూనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు

# తాము ఎంచుకున్న రంగాల్లో యువత స్వశక్తితో రాణించాలి

– తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకాంక్ష – ఘనంగా సాయి శిల్పా లాండ్రీ సర్వీస్ సెంటర్ ప్రారంభం

**కురబలకోట,మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలం,అంగళ్లులో మిట్స్ కాలేజీ ఎదురుగా సాయి శిల్పా లాండ్రీ సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవాన్ని సాయి నాగ రాజు,సాయిశంకర్‌లు ఏర్పాటు చేశారు.బుధవారం ఈషాపు ప్రారంభోత్సవానికి నిర్వాహకులు ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్,మదనపల్లె టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యా సాగర్,టిడిపి మదనపల్లె నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు మరియు రజక సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ముసలికుంట నాగయ్య ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పూల మురళి,రజక సంఘం నాయకులు వెంకట రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం



ఉపాధి రంగంలో రాణించడానికి ఎంచుకున్న లాండ్రీ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు విని యోగదారుల ఆదరాభిమానాలు చూరగొని ,లాభాలు గడించి అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు.

# శివరామపురంలో ప్రపంచ క్యాన్సర్ డే : డా:రాధ మాధవి



**పీలేరు మేజర్‌న్యూస్ :** మంచి జీవనశైలి తోడుంటే మనవెంట రాదు క్యాన్సర్ వ్యాధి అన్నారు డా:రాధ మాధవి.బుధవారం ప్రపంచ క్యాన్సర్ డే దినోత్సవం శివరామపురములో వారి సిబ్బందితో కలిసి నిర్వహించారు. సరదకోసం యువత పొగాకు వాటి ఉత్పత్తులకు బానిసలై నివారనేలేని వ్యాధులబారిన పడుతున్నారని,కాన్సర్ శాపం కాదని, చెడు వ్యాసనాలే ఈ పరిస్థితి కి కారణమని,ప్రేమ దయతో ఒకరి నొకరం పొగాకు ఉత్పత్తులవల్ల క్యాన్సర్ జాగ్రత్త అని అవగాహన పెంచుకొని అనుమానం ఉంటే ఆసుపత్రికి వెళ్లి డాక్టర్‌నిసంప్రదించాలనిడా:మాధవిఅక్కడిప్రజలకు వివరించారు.కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఇఓ కృష్ణమ్మ,పర్యవేక్షకులు చిన్నప్ప సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన కస్తూర్బా గాంధీ కళాశాల ప్రారంభోత్సవం

విచ్చేస్తున్న నాయకులు, అధికారులు...

**పెండ్లిమర్రి, మేజర్ న్యూస్** : పెండ్లిమర్రి మండల కేంద్రం దగ్గరలోని నూతన కస్తూర్బా గాంధీ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, కమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు యువ నేత పి కృష్ణ చైతన్య రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి నరసింహారెడ్డి హాజరవుతున్నట్లు మండల టిడిపి ఇన్చార్జ్ ఎస్ పి జి ఆర్ ఓ ప్రకటనలోతెలుపుతూకార్యక్రమానికికూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు...





# ఘనంగా గ్రంథాలయం చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం

– శుభాకాంక్షలు తెలిపిన బుక్కే మనోహర్ నాయక్

**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** తిరుపతి నగరం, అన్నమయ్య సర్కిల్ జిల్లా గ్రంథాలయం దగ్గర బుధవారం ఉమ్మడి చిత్తూరు జిల్లాల నూతన గ్రంథాలయం చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది.ఈ నేపథ్యంలో తంబళ్లపల్లి నియోజకవర్గం, పెద్ద మండ్యం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి మరియు ఏవీఎస్, ఏపీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బుక్కే మనోహర్‌నాయక్ శాలువా,గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రెడ్డివారి గురువారెడ్డి తెలుగుదేశం పార్టీలో ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుంచి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పార్టీ పదవులను సమర్థవంతంగా నిర్వర్తించిన గురువారెడ్డి గ్రంథాలయం చైర్మనుగా బాధ్యతలు చేపడుతుండడం శుభసూచికమన్నారు.పార్టీకి ఎన్నో సేవలు అందించి ప్రతిపక్షంలో 24 కేసులు పెట్టించుకున్న వ్యక్తి గురవా రెడ్డి తెలుగుదేశం పార్టీ ఆయన కృషిని గుర్తించి చిత్తూరు ఉమ్మడి జిల్లా గ్రంథాలయం చైర్మనుగా ఇవ్వడం ఎంతో సంతోషదాయమన్నారు. భవిష్యత్తులో ఆయన ఇంకా ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ,తిరుపతి టిడిపి జిల్లాఅధ్యక్షురాలుపనపాకలక్ష్మి,యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్,టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.ధారు నాయక్ తెలుగుదేశం పార్టీ



అధికార ప్రతినిధి మేడా విజయ్ శేఖర్ రెడ్డి ,కోడూరు బాలసుబ్రమణ్యం మరియు స్టేట్ఎస్సీ కమిషన్ మెంబర్ గిరిజ,రాష్ట్ర సలహా మండలి మెంబర్ సుబ్బయ్య,టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి కళావతి,చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డు అపవిత్రం చేసిన వైసిపి నాయకులు



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం నాయకులు కల్తీ నెయ్యి కి సంబంధించిన వైసిపి నాయకుల ఫ్లెక్ కార్డులు చేత బట్టి భారీనిరసనకార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా తంబళ్లపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ పోతుల సాయినాథ్ మాట్లాడుతూ తిరుమల సన్నిధానం లో అవు పాలు లేకుండా నెయ్యి తయారు చేయడం ఎంత దారుణం అని అన్నారు..స్పెషల్ సిట్ అధికారులుసైతంనెయ్యి లో కెమికల్ వాడారని నివేదికతో తెలిపారు.కోట్ల రూపాయలు దోచోకోవాలని సాక్షాత్తు కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి నే మోసం చేశారు.మండల నాయకులు తంబళ్లపల్లె నియోజకవర్గం నుండి వైసీపీ పై ఘాటుగా విమర్శించారు....25కోట్ల లడ్డూ విక్రయాలు కల్తీ చేసి కోట్లు సొమ్ము చేసుకున్నవారిపై కటిన చర్యలు తీసుకోవాలని కోరారు.కల్తీ నెయ్యికి సంబంధించిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలి వైసిపి పార్టీ నాయకులు చేసిన ఈ దారుణం ను ప్రజలు, భక్తులు,కూటమి నాయకులు వారిని ఎప్పటికి క్షమించరు.. ప్రజలకు వైసిపి చేసిన మోసం బయట పడి ఇప్పుడు 11సీట్ల కు వచ్చారు. హిందూ మనో భావాలను దెబ్బ తీసేవిధంగా వైసిపి ప్రభుత్వం లో దేవుని అభిషేకం నకు కల్తీ నెయ్యి వాడారు.రాబోయే ఎన్నికల్లో దేవుని శాపం తగలి వైసిపి పార్టీ శూన్యం అవుతుంది. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ లు వైసిపి నాయకులు చేసిన కల్తీ నెయ్యి విషయాలు మాట్లాడిన సంభాషణ ను వెలుగులోకితెచ్చారు.ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె నియోజకవర్గంలోని 6 మండలాల జనసేన పార్టీ మండల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శిలు ,మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుండీల ద్వారా మఠానికి ఆదాయం



**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ :** భక్తులు సమర్పించిన కానుకలు ద్వారా 30 లక్షల 94, 987 రూపాయలు ఆదాయం వచ్చినట్లు మేనేజర్ తెలిపారు. 65 రోజులకు సంబంధించి ఎనిమిది హుండీలను సేవా సమితి వారిచే లెక్కింపు చగాఈఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు ఈ ఈ లెక్కింపులో మఠాధిపతి వీరధర్మజ వెంకటాద్రి స్వామి దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ పర్యవేక్షించారు. ఈశ్వరి దేవి మఠంలో...... ఈశ్వరి దేవి మఠంలో జరిగిన వేలం పాటలో ఈశ్వరి దేవి మఠానికి నాలుగు లక్షల 58 వేల ఐదు వందలరూపాయలు ఆదాయం వచ్చినట్లు జగన్మోహన్ రెడ్డి తెలిపారు. కొబ్బరి చిప్పల సేకరణ ద్వారా రెండు లక్షల అరవై వేల రూపాయలు పాదరక్షల భద్రపరచడం ద్వారా పాదరక్షలు భద్రపరచుట ద్వారా 18 వేల రూపాయలు మరుగుదొడ్ల నిర్వహణ ద్వారా 1,77,000 భక్తులు అమ్మవారికి సమర్పించిన చీరల వేలం ద్వారా 35 వేల రూపాయలు చీరల వేలం ద్వారా ఆదాయం వచ్చినట్లు తెలిపారు ఈ టెండర్ల ప్రక్రియలో మఠాధిపతి శివకుమార్ స్వామి దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ పాల్గొన్నారు

## వైఎస్సార్‌సీపీలో చేరిన చిప్పిలి మురళి

– సాదరంగా ఆహ్వానించిన సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఏపీలో త్వరలో సంస్థల ఎన్నికల నగారా మోగనున్న నేపథ్యంలో మదనపల్లె నియోజకవర్గ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది.ఇందులో భాగంగా పొన్నేటిపాలెం పంచాయతీలో జనసేన పార్టీకి కోలుకోలేని దెబ్బతగిలింది.మదనపల్లె వైసీపీ సమన్వయకర్త నిసార్ అహ్మద్ సమక్షంలో బుధవారం చిప్పిలి గ్రామానికి చెందిన జనసేన కీలక నేత మురళితన మద్దతుదారులతో కలిసి అధికారికంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ముందుగా మురళికి పార్టీ కండువా కప్పి,పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.స్థానిక నాయకత్వం మద్దతు ఈ రాజకీయ మార్పులో చిప్పిలి ప్రాంతానికి చెందిన ముఖ్య నేతలు కీలక పాత్ర పోషించారు.చిప్పిలికి చెందిన ప్రవీణ్, మల్లికార్జున రెడ్డి,నరసింహా రెడ్డి,అక్కుల్ రెడ్డి,రమేష్ రాయల్,సన్నీ ఇతర ముఖ్య నాయకులు,పార్టీకార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని మురళి చేరికకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ మురళి,మన వైఎస్సార్‌సీపీ కుటుం బంలోకి సాదర స్వాగతం పలుస్తున్నామని,పార్టీలో చేరినందుకు మాకు చాలా సంతోషంగా ఉంద న్నారు.ఎప్పటిలాగే మీ పనిని అంకితభావంతో, మంచి మార్గంలో కొనసాగించాలని కోరుకుంటు న్నట్లు తెలిపారు.మనందరం కలిసి ప్రజల కోసం పనిచేద్దాం,మీకు మా పూర్తి మద్దతు ఉంటుందని ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి,నిస్సార్అహ్మద్‌నాయకత్వం పట్ల ఆకర్షితుడనై, పొన్నేటిపాళ్యం పంచాయతీ ప్రజలకు మరింత మెరుగైనసేవలందించాలనేఉద్దేశంతో వైఎస్సార్‌సీపీ లో చేరినట్లు తెలిపారు.రాజకీయంగా మెరుగైన అవకాశాలు లభిస్తాయని,అభివృద్ధిలో భాగస్వాము లు కావచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు చిప్పిలి వంటి కీలక గ్రామం నుండి ముఖ్యనేతలు వైసీపీలోకి రావడం, పొన్నేటిపాలెం పంచాయతీలో పార్టీ విజయావకాశాలను రెట్టింపు చేసింది.నిస్సార్ అహ్మద్‌వ్యూహంతోమరిన్నిచేరికలు ఉండే అవకాశంఉందనిస్థానికరాజకీయవర్గాల్లోచర్చ జరుగుతోంది.ఈ కార్యక్రమంలో వైసిపి చేనేత విభాగం అన్నమయ్యజిల్లా అధ్యక్షులు శీలం రమేష్,కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్,చెన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డైరీని ఆవిష్కరించిన మేయర్ పాక సురేష్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ చాంబర్‌లో బుధవారం వైస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ 2026 డైరీ, క్యాలెండర్ లను మేయర్ పాక సురేష్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలు చెల్లించడం వారికి రావాల్సిన అరియర్స్ లాంటి విషయంలో ఎప్పుడు జాప్యం చేసేవారు కాదనిగుర్తుచేశారు.2029జరగబోయేఎన్నికల్లోతప్పనిసరిగా ఉద్యోగస్తులందరూ ఏకతాటిపై జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి నీ చేసేందుకు కృషి చేయాలని ఆయన వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బండినిత్యానందరెడ్డి,వైయస్సార్ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు గంగాధర్ , సెక్రెటరీ నరసింహులు ఆర్గనైజింగ్ సెక్రెటరీ జనార్ధన్ రెడ్డి నాయకులు , వెంకటేశ్వర రెడ్డి,ప్రసాద్ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిని ముందుగా గుర్తిస్తే పూర్తిస్థాయిలో నయం చేయవచ్చు

– మిట్స్ యూనివర్సిటీలో అవగాహన సదస్సు





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు ఇండస్ట్రీ రిలేషన్స్ సెల్ వారి ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లె స్వాస్థ హాస్పిటల్,చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ ఆదర్శ్ రెడ్డి పాల్గొని,విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు.ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ రోగుల సంఖ్య పెరుగుతుండగా భారత్‌లో అధికంగా ఉండడం ఆందోళనకరమని,జీవనశైలి మార్పులు, జంక్ ఫుడ్,మద్యపానం, పొగత్రాగడం,అధిక ఒత్తిడి,సరైన వ్యాయామం లేకపోవడం,తగినంత నీరు తాగకపోవడం వంటి అలవాట్లు క్యాన్సర్‌కు ప్రధాన కారణాలని తెలిపారు.క్యాన్సర్ గొంతు, ఊపిరితిత్తులు,చర్మం,ఉదరం,బ్రెస్ట్ వంటి శరీర భాగాలకు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, అయితే మొదటి దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే పూర్తిగా కోలుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.క్యాన్సర్ నాలుగు దశల్లో ఉంటుందని ,ప్రారంభ దశలో చికిత్స పొందితే వ్యాధి నుంచి విముక్తి పొందవచ్చని పేర్కొంటూ తమ ఆసుపత్రిలో క్యాన్సర్ రోగులకు ప్రత్యేక సదస్సులు,చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు.అనంతరం మిట్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ ఎక్కువ కాలం ప్లాస్టిక్ వినియోగం చేయడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్,ప్రోస్టేట్ క్యాన్సర్ వంటి వ్యాధులు ప్రమాదం పెరుగుతుందని వైద్యులు హెచ్చరిస్తు న్నారని.కాబట్టి ప్లాస్టిక్ బాటిళ్లు,డబ్బాల వాడకాన్ని తగ్గించి,స్టీల్ లేదా గాజు పాత్రలను ఉపయోగించడం,ప్లాస్టిక్‌లో వేడి ఆహారం పెట్టకపోవడం, ప్లాస్టిక్‌ను కాల్చకపోవడం వంటి జాగ్రత్తలు తీసుకుంటే మన భవిష్యత్తు తరాల వారిని క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా చూసుకోవచ్చని తెలిపారు .స్వాస్థ హాస్పిటల్‌తో మిట్స్ యూనివర్సిటీ కుదుర్చుకున్న ఎంఓయూలో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ అండ్ అసిస్టెంట్ డైరెక్టర్,ఇండస్ట్రీ రిలేషన్స్ డాక్టర్ పి.ఎం.బాలాజీ,డాక్టర్ ఆర్.చెన్నయ్య,కో-ఆర్డినేటర్లు జి.కుమార్,డాక్టర్ బి.సింహాద్రి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టపరంగా చర్యలు



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ :** చిన్న పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టపరంగా చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని కడప సర్కిల్ 3 కార్మిక శాఖ అధికారి అల్లా బకాస్, అసిస్టెంట్ కార్మిక శాఖ అధికారి పావని తెలిపారు. మంగళవారం నాలుగు రోడ్ల కూడలిలో ఇండియా ప్రచార కార్యక్రమంలో భాగంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకునే వయసున్న చిన్న పిల్లలను పనిలో పెట్టుకోవడం వల్ల వాళ్ల భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్న ఆశయంతోనే రాష్ట్రప్రభుత్వాలుసంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పనులకు పంపకుండా పాఠశాలలకు పంపాలని అన్నారు. మార్చి 31 వరకు తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. నాలుగు రోడ్ల కూడలి లోని హోటల్లు, జనరల్ స్టోర్లు,ఆటోమొబైల్ షాప్‌లలో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. బాల కార్మికులు ఎక్కడైనా కనిపిస్తే చైల్డ్ లైన్ 1098కి సమాచారం ఇవ్వాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ షబీరున్, రెడ్స్ ఎన్జీవో వాణి పాల్గొన్నారు.

## చైతన్య సంస్థలో ఘనంగా పీటీఎం శివప్రసాద్ జన్మదిన వేడుకలు

– చిన్నారులు,వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని దేవత నగర్ నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో బాస్ వ్యవస్థాపకులు, బీసీకే పార్టీ ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదనపల్లి జిల్లా సాధన కోసం ఉద్యమాలు చేపట్టిన పిటిఎం శివప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ముందుగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో ఆశ్రయం పొందుతున్న నిరాధారణ గురైన పిల్లలు మరియు ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ అంబేద్కర్ జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడుస్తూ మదనపల్లె జిల్లా ఏర్పాటుకు కృషిచేసిన పిటిఎం శివప్రసాద్ ఎప్పుడు మాకు స్ఫూర్తిదాయకులేనని తెలుపుతూఆయనకుహార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.అనంతరం పిటిఎం శివప్రసాద్‌మాట్లాడుతూ చైతన్య సంస్థ చిన్నారులు, వృద్ధుల సమక్షంలో తన పుట్టినరోజు వేడుకలు జరుపు కోవడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో సంస్థ అభివృద్ధికి తనవంతు సహాయ ,సహకారాలు అందజేస్తానని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఎంపీఆనందన్,కవితారాణిలు శాలువాతో సత్కరించిపీటీఎంశివప్రసాదునిఘనంగా సత్కరించారు.

# రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

▪ తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ▪ ఒంటిమిట్ట తహశీల్దార్ దామోదర్ రెడ్డి



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్;** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా రాజముద్రలతో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని,గత వైకాపా ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఫోటోతో జారీ చేసిన పాస్ పుస్తకాలపై ప్రజల్లో వ్యక్తమైన తీవ్ర అసంతృప్తిని కూటమి ప్రభుత్వం పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం వాటి స్థానంలో అధికారిక రాజముద్ర ఉన్న పాసు పుస్తకాలను రైతులకు అందజేస్తుందని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. గురువారం నాడు ఒంటిమిట్ట మండలం నారా యణరాజుపేట గ్రామం నందు మండల తాహసిల్దార్ తో కలిసి పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా హాజరై చమర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఈ సర్వే పూర్తయిన తర్వాత రాజముద్రలతో కూడిన నూతన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతుందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా నూతన విధానం ద్వారా భూమి యజమానులకు పూర్తి హక్కులు లభిస్తాయని చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి,మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి,మండల స్థాయి అధికారులు ,తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, రైతులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# హత్యరాల మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిద్దాం

▪ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం ▪ ముఖ్యఅతిథిగా సమీక్షా సమావేశానికి హాజరైన నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట,మేజర్ న్యూస్;** పవిత్ర పుణ్యక్షేత్రం హత్యరాల శ్రీశ్రీశ్రీ కామాక్షి త్రేతేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు గొప్ప అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు సబ్ కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై బ్రహ్మోత్సవాలపై అధికారులకు పలు సలహాలు సూచనలు చమర్తి జగన్ మోహన్ రాజు చేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని,క్యూలైన్లో భక్తులకు సరఫరాతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం ఆయన గౌరవ సబ్ కలెక్టర్ మరియు ఏఎస్పీతో కలిసి హత్యరాల నందు పర్యటిస్తూ బహుద నది,దేవస్థానం ఆలయ పరిసరాలను జగన్‌మోహన్‌రాజు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో అన్ని శాఖల అధికా రులు,హత్యరాల చైర్మన్, తెలుగుదేశంపార్టీముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన

▪ ఈ పంట నమోదు తప్పనిసరి ▪ సంయుక్త వ్యవసాయ సంచాలకులు బి చంద్ర నాయక్



**కమలాపురం మేజర్‌న్యూస్ :** మండల పరిది లోని గొల్లపల్లి జంబాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి. సంయుక్త వ్యవసాయ సంచాలకులు బి చంద్ర నాయక్ పొలం పిలుస్తోంది కార్యక్రమలో పాల్గొని రైతులకు రబీలో సాగు చేస్తున్న పంటలైన వరి, నూగు, వేరుశనగ పంటలలో తీసుకోవలసిన మంచి యాజమాన్య పద్ధతులను వివరించినారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులు జీవన ఎరువులు మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా భూమి సత్తువను పెంచే కషాయాలు, ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విత్తనాల వాడకాన్ని పెంచాలని సూచించారు. వరిలో కాంప్లెక్స్ (ఫాస్ఫేట్) ఎరువులను దుక్కిలో మాత్రమే వేసుకోవాలని పైపాటుగా వేయరాదని రైతులకు సూచించారు. యూరియా అధికంగా వాడడం వలన మొక్కలు పచ్చదనం పెరిగి నాణ్యత దిగుబడి తగ్గుతుంది మొక్కలు బలహీనంగా మారి చీడపీడలు అధికంగా ఆశిస్తాయని కావున సిఫారసు చేసిన మేరకు ఎరువులను వాడాలని తెలియజేశారు. రసాయనిక ఎరువులు అధికంగా వాడినట్లయితే మట్టిలో ఉండే సూక్ష్మజీవులు చనిపోయి మట్టి చౌడుబారుతుందని భూగర్భ జల కాలుష్యము జరుగుతుందని ఇతర పోషకాల శోషణ తగ్గుతుందని తెలిపారు. పంట మార్పిడి చేయడం వలన చీడపీడల ఉధృతి తగ్గి మంచి దిగుబడిని సాధించవచ్చు.. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని అదేవిధంగా ఈ పంట నమోదు పంట వేసిన ప్రతి రైతు చేసుకోవాలని తెలియజేశారు. ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోని రైతులకు రాబోయే కాలంలో పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ స్కీముల ద్వారా అందే డబ్బులు రావని తెలిపారు. రైతులు ప్రతి స్కీం ద్వారా లబ్ధి పొందాలంటే తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో,గ్రామ వ్యవసాయ సహాయకులు గిరిబాబు, సునీల్ మరియు రైతులు పాల్గొన్నారు.

# కళ్యాణం....కమనీయం...

బివిఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వేలాది భక్తులకు అన్నదానం



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని పాత బస్టాండ్‌లో వెలసిన శ్రీ పద్మా వతి వెంకటేశ్వర సమేత ఆలయంలో బ్రహ్మో త్సవాల్లో భాగంగా బుధవారం వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర స్వామిలా కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో కళ్యాణం కమనీయంగా సాగింది. ఉదయం నుంచి వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగాస్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. కళ్యాణం మహోత్సవ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉండడంతో వేలాదిమంది భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బివిఎస్ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి వారి సోదరుల ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమంలోపాల్గొనిఅన్న ప్రసాదాలను పొందారు ఆలయఅర్చకులు నిర్వాహకులు కూడా స్వామివారి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు కార్యక్రమంలోఆలయనిర్వాహకులు హరి రాజా సుబ్బయ్య శ్రీనివాసులుకర్ణాకర్‌తోపాటు ఆలయ నిర్వాహకులు అర్చకులు,సిబ్బందిభక్తులు తదితరుల పాల్గొన్నారు.



# మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి శుభాకాంక్షలు

– వైఎస్ఆర్ కడప జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రటరీ కుంట్లపల్లి వెంకటేశ్వర రెడ్డి



**కడప మేజర్‌న్యూస్ :** తిరుపతి స్వగృహం కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాయలసీమ రీజినల్ కో– ఆర్డినేటర్,మాజీమంత్రి, ఎమ్మెల్యే పెద్దయాన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని కలిసి శాల్వా కప్పి పుష్పం గుచ్చం అందజేసిన వైయస్సార్ కడప జిల్లా యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ కుంట్లపల్లి వెంకటేశ్వర రెడ్డి బుధవారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకోసంకష్టపడిపనిచేసినందుకుప్రతి ఒక్కరికి పదవులు వస్తాయి తెలిపారు. మీనమ్మకాన్నినిలబెట్టుకుంటాననిపార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని మనస్ఫూర్తిగా పార్టీ కోసం కష్టపడి పని చేస్తాను. మీ అందరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను.ఎప్పటికీ మీ ఆశీస్సులు, మద్దతు ఇలాగే నాపై ఉండాలని కోరుకుంటున్నానాన్నరు.నిరంతరంపార్టీఅభివృద్ధికిపాటుపడుతానని తెలిపారు.

# బండ్ల గణేష్ మహా సంకల్ప యాత్రలో ఒంటిమిట్ట టిడిపి కూటమి నాయకులు



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్;** ఒంటిమిట్టలో.ప్రముఖసినీ నిర్మాత బండ్ల గణేష్ కు భారీ జన సంద్రోహం మధ్య ఘన స్వాగతం పలకడం జరిగింది. బండ్ల గణేష్ తో ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఆర్ వి లోకేష్. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బొబ్బిలి రాయుడు. సుబ్బయ్య ఆయనకుఘనస్వాగతంపలికారుఆయనమాట్లాడుతూనారా చంద్రబాబునాయుడు సీఎం అయితే తిరుపతి పాదయాత్రగా వస్తానని తిరుపతి వెంకన్నకు మొక్కుకున్నానని కోరిక తీరందువలన తిరుమలకు పాదయాత్రగా వెళ్తున్నారని చెప్పారు.టిడిపి సీనియర్ నాయకుడు బొబ్బిలి రాయుడు. బొడ్డే వెంకట రమణ. మల్లేష్ యాదవ్. లోకేష్. టిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**నందలూరు మేజర్‌న్యూస్:** కడప జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉమా మహేశ్వర్ రావు నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి ఐలర్, డీప్ ఫ్రెజర్, అటెండన్స్ రిజిస్టర్, ఫార్మశీ రూమ్, ల్యాబ్ పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. నందలూరు, ఆడపూరు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంను తనిఖీ చేసి వారి రికార్డ్ను, యమ్‌సిపి కార్డ్స్, ఏఇఎఫ్ఐ కిట్స్, హబ్ కటర్స్, డ్యూ లిస్ట్ పరిశీలించి ఆరోగ్య సిబ్బంది కి తగు సూచనలు చేశారు, అనంతరం నందలూరు ఉన్నత పాఠశాలలో కాన్సర్ వ్యాధి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్ కమల్, డాక్టర్ కార్తీక్ విశ్వనాథ్, సిహెచ్ఓలు వెంకట నారాయణ, మునిరెడ్డి , పిహెచ్‌న్ శైలజ, సూపెర్వైసర్ సునీల్ కుమార్ ఆరోగ్య సబ్బంది పాల్గొన్నారు.



# రాయలసీమ అభివృద్ధికి లక్ష కోట్లు కేటాయించాలి

- శ్రీబాగ్ ఒప్పందం అమలు చేయాలి
- ఒపిడిఆర్ రాష్ట్ర కార్యదర్శి రాంకుమార్



**కడప మేజర్‌న్యూస్ :** రాయలసీమ సమగ్రాభివృద్ధికి లక్ష కోట్ల రూపాయలు కేటాయించి, శ్రీబాగ్ ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని పీడీఎస్‌యూ ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది, కడప నగరంలోని యూటీఎఫ్ భవనంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించిన రాయలసీమ ప్రాంతీయ సదస్సులో ఒపిడిఆర్ రాష్ట్ర కార్యదర్శి రాంకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, ఈ సదస్సుకు పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు కె. భాస్కర్ అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా రాంకుమార్ మాట్లాడుతూ ఏపీని ఏ అంటే అమరావతి, పి అంటే పోలవరం గా మార్చి,ఈరెండు పేర్లతో వచ్చిన నిధులను కూటమి ప్రభుత్వం దోపిడీ చేస్తూ వెనుకబడిన రాయలసీమ ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు, శ్రీబాగ్ ఒప్పందంలో రాయలసీమకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దశాబ్దాలుగా ప్రభుత్వాలుఈప్రాంతప్రజలనుమోసం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు, రాయలసీమ అభివృద్ధి పేరుతో బూటకపు హామీలు ఇచ్చి కావాలని ఈ ప్రాంతాన్ని వెనుకబాటుగా ఉంచుతున్నారని విమర్శించారు, విద్యా సంస్థలు, సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రాయలసీమ యువత నిరుద్యోగంతో తీవ్రంగా నలుగుతోందని అన్నారు, కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకుముగ్గురు ముఖ్యమంత్రులు శంకుస్థాపన చేసినప్పటికీ నేటికీ పరిశ్రమ ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. కడప మహానాడు అనంతరం 18 రోజుల్లో ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభిస్తామని చంద్రబాబు నాయుడు ప్రకటించినప్పటికీ 18 నెలలు గడిచినా ఎలాంటి పురోగతి లేదని విమర్శించారు. వెంటనే ఉన్నత విద్యా సంస్థలు, పరిశ్రమలు ఏర్పాటు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు, ఈ సదస్సులో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులుఆర్.హరికృష్ణమాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం నుంచి అనేక మంది మంత్రులు, ముఖ్యమంత్రులువచ్చినప్పటికీ ఈ ప్రాంత అభివృద్ధి తీవ్రంగా నిర్లక్ష్యం చేయబడిందన్నారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టిస్తూ తమ అధికారాన్ని నిలబెట్టు కుంటున్నాయని విమర్శించారు, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి, పోలవరం తప్ప మరే ప్రాంతం అభివృద్ధిచెందేదిశగాలేదన్నారు,మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయా లనే ఆలోచన ఏ ప్రభుత్వానికీ లేదని, ఈ విధానాలకు వ్యతిరేకంగావిద్యార్థులు, యువజనులు పెద్దఎత్తున ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు, ఈ సదస్సులో పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకన్న, రాజశేఖర్, సునీల్, సహాయ కార్యదర్శి రాజేష్, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జాకీర్, లోకేష్, నంద్యాల జిల్లా కార్యదర్శి రాంబాబు, కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు బాబావలి, అనంతపురం జిల్లా నాయకులు వినోద్, కడప జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర, మానస, మాజీ పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి సిఎస్ సాగర్, మాజీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ రామచంద్రయ్య, అరుణోయ రాష్ట్ర నాయకుడు ఖదీర్ తదితరులు పాల్గొన్నారు. రాయలసీమ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువజనులు హాజరయ్యారు..

# బండ్ల,గణేష్‌కు సంఘీభావం తెలిపిన ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ బాషా



**కమలాపురం మేజర్ న్యూస్ :** నటుడు. నిర్మాత బండ్ల గణేష్ హైదరాబాద్ నుండి తిరుమలకు పాద యాత్ర చేస్తూ జిల్లాలోకి రావడంతో ముస్లిం మైనార్టీ కడప పార్లమెంటు అధ్యక్షులు ఖాదర్ బాషా ఆయనకు సంఘీభావం తెలిపారు. మంగళవారం ఉదయం కడప నుంచి పాదయాత్ర ప్రారంభిస్తున్న సమయంలో ఖాదర్ బాషా కడపకు వెళ్లి ఆయన పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ శాలవాతో బుక్కేతో సన్మానించారు ఆయన వెంట కుదితీరం నడిచారు ఈ సందర్భంగా ఖాదర్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోసం ఇంత కఠినమైన నిర్ణయం తీసుకొని పాదయాత్ర చేస్తున్న మీకు భవిష్యత్తులో పార్టీ సముచిత స్థానం ఉంటుందన్నారు మిగిలిన ఈ పాదయాత్ర కూడా సజావుగా జరిగి తిరుమల వెంకటేశ్వర స్వామి వారి దర్శనం బాగా జరగాలని ఆ శ్రీనివాసుని వేడుకుంటున్నాను అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా 18 గంటలు పనిచేస్తున్న ముఖ్యమంత్రి మరి ఎవరు లేరని అలాంటి ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటున్నామన్నారు. ఈయన వెంట రామసుబ్బారెడ్డి. హరిప్రసాద్ పాల్గొన్నారు..

# పశు వైద్య కళాశాలలో కుక్కల ప్రదర్శన,బాధ్యతాయుత కుక్కల యాజమాన్యం కార్యక్రమం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపవరం పంచాయతీలో వున్న శ్రీ వెంకటేశ్వర పశు వైద్య కళాశాలలో ఇండియన్ సొసైటీ ఆఫ్ అనిమల్ ప్రొడక్షన్ అండ్ మేనేజ్మెంట్ సంయుక్తంగా బుధవారం కుక్కల ప్రదర్శన మరియు బాధ్యతాయుత కుక్కల యాజమాన్యం జూనోటిక్ వ్యాధులు నిర్వహణపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి నుండి పశువైద్య విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ ఆర్ వి సురేష్ కుమార్, భారతీయ పశు వైద్య మండలి సభ్యులు డాక్టర్ ఎల్ గీతా ప్రియా, ఐఎస్ఏపీఎం అధ్యక్షులుడాక్టర్‌కేఆనందరావు, కుక్కల ప్రదర్శనకు న్యాయ నిర్ణేతలుగా గన్నవరం పశు వైద్య కళాశాల నుండి డాక్టర్ సిహెచ్ వెంకటశేషయ్య, పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రమణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యొక్క కన్వీనర్ డాక్టర్ ఇందిరా ఈ కార్యక్రమానికి అతిథులను, పెంపుడు కుక్కల యజమానులను అందరినీ ఆహ్వానించి ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశము మరియు కార్యక్రమంలోని వివిధ అంశాలను గురించి వివరించారు. కార్యక్రమం యొక్క చైర్మన్, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శకుంతలా దేవి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెంపుడు కుక్కల యజమానులందరికీవాటి యాజమాన్యం మరియు సంక్రామిక వ్యాధులపై అవగాహన కల్పించారు. విశ్వవిద్యాలయ డీన్ డాక్టర్ సురేష్ కుమార్ కళాశాల ద్వారా పెంపుడు కుక్కలకు అందిస్తున్న వివిధ రకాల శస్త్ర చికిత్సలు మరియు వైద్య సౌకర్యాల గురించి వివరించి కళాశాల అధ్యాపక బృందం పెంపుడు జంతువులకు మంచి చికిత్సలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి దేశీయ ముధోల్ హౌండ్, లాబ్రడార్, హస్కీ, పోమేరానియన్, జర్మన్ షేపర్డ్, రాట్వీలర్ మొదలగు 15 జాతులకు చెందిన మొత్తం 51 కుక్కలు ప్రదర్శనలో పాల్గొనడం జరిగింది. ప్రదర్శన అనంతరం ప్రతి జాతిలో మొదటి మూడు విజేతలకు బహుమతులు ఇచ్చి చివరిగా తిలక్ కుమార్ రెడ్డికి చెందిన ముధోల్ హౌండ్ జాతి కుక్కనుఈప్రదర్శనలోఛాంపియన్‌గా ప్రకటించారు. కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లు పై కేసు నమోదు

**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని పెండ్లిమర్రి గ్రామంలో పేకాట ఆడుతున్న ఏడు మందిపై దాడులు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సైసుభాన్‌తెలిపారు తెలిసిన సమాచారం మేరకు పెండ్లిమరిలో రెండుచోట్ల పేకాటఆడుతున్న ఏడుమందిపై కేసు నమోదు చేసి ఒకరి వద్ద నుండి 4300 మరొకరువద్దనుండి3200నగదుస్వాధీనంచేసుకున్నట్లుఎస్సైసుభాన్ తెలిపారు

# 105 మంది బాలికలకు ఉచిత కంటి అద్దాల పంపిణీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని వైవిఎస్ బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం దాదాపు 105 మంది బాలికలకు ఉచిత కంటి అద్దాలు గౌరవ శాసనసభ్యులు వరదరాజులు రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఇక్కడ గత సంవత్సరం నవంబర్ నెలలో ఆఫ్తాల్మిక్ అధికారి కేజీ రఘురాం రెడ్డి ఐదు రోజులు 1039 మంది పిల్లలకి కంటి పరీక్షలు నిర్వహించి 105 మందికి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించి వారికి ప్రభుత్వం ద్వారా కంటి అద్దాలు తెప్పించి ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ స్కూల్లోచదువుతున్నపేదమధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ఉచిత పరీక్షలు మరియు కంటి అద్దాలు ఇవ్వడం వలన పిల్లలందరి కంటిచూపు మెరుగవడమే కాకుండా వారి కుటుంబాలకి ఆర్థిక భారం తగ్గించినట్లు అవుతుందని అన్నారు. అలాగే పిల్లలందరూ ఈ ఉచిత కంటి అద్దాలని క్రమం తప్పకుండా వాడుతూ దృష్టిని మెరుగుపరుచుకోవాలని, మంచి ఆహారం తీసుకోవాలని సూచిస్తూ ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వం ద్వారా జరగడం సంతోషంగా ఉందని తెలిపారు. డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గీత మాట్లాడుతూ మంచి ఆహారం తీసుకోవడంతో పాటు నిత్యంవ్యాయామంచేసుకుంటూక్రీడలు ఆడుకుంటూ స్మార్ట్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని అలాగే ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన అద్దాలని సక్రమంగా వాడాలని కోరారు, తదుపరి కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుమన్, వైయమ్‌ఆర్‌కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ ఇలాంటి స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్స్ మండలంలోని అన్ని స్కూల్స్‌లో నిర్వహిస్తున్నామని పిల్లలందరూ ప్రోగ్రామ్స్ జరిగేటప్పుడు తప్పనిసరి హాజరై ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు.తదుపరిఆఫ్తాల్మిక్‌అధికారి రఘురాంరెడ్డి మాట్లాడుతూ ఈలాంటి స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్స్ రాష్ట్రమంతటా నేషనల్ ప్రోగ్రాం ఫర్ కంట్రోల్ అండ్ బ్లైండ్నెస్ జాయిన్ డైరెక్టర్ సునీల్ నాయక్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము అన్ని జిల్లాల డిబిసిఎస్ చైర్మన్ అయిన కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల డిఎం అండ్ హెచ్ ఓ లు మరియు డిబిసిఎస్ ప్రోగ్రాం మేనేజర్స్ సూచనలతో ఆగస్టు నుండి నవంబర్ వరకు జిల్లాలోని ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ లతో పరీక్షలు చేయించి ఉచిత కంటి అద్దాలు ఇవ్వడమే కాకుండా రిఫరల్ కేసెస్‌కి సర్జరీస్ అవసరమైతే ఉచితంగా చేస్తారని తెలిపారు. 2025వ సంవత్సరం చేసిన ఈ ప్రోగ్రాంను కేంద్ర ప్రభుత్వం అభినందించిఈసంవత్సరంమరింత ఎక్కువ మందికి కంటి పరీక్షలు జరిగే దానికి ఎక్కువ బడ్జెట్ తీసుకురావడంలో జాయిన్ డైరెక్టర్ అయినటువంటి డాక్టర్ సునీల్ కుమార్ నాయక్ చేస్తున్న కృషిని అభినందించారు. అలాగే రాష్ట్రంలోని పేద విద్యార్థులందరికీఇటువంటిసేవలు అందించాలంటే ఖాళీగా ఉన్న ఆఫ్తాల్మిక్ అధికారుల పోస్ట్ లు ఫిలప్ చేసి కొత్తగా శాంక్షన్ అయిన 91 పోస్టుల్ని ఫీల్ చేసినట్లయితే ఎక్కువమంది పేద ప్రజలకి సేవలు అందడమే కాకుండా రిటైర్మెంట్కు దగ్గరలో ఉన్న చాలామంది ఆఫ్తాల్మిక్ అధికారులు కు తోడ్పాటు అందించినవారవుతారనికోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, డిప్యూటీ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఈ వెంకటేశ్వర్లు, ఆఫ్తాల్మిక్ అధికారి తేజ, వైఎంఆర్ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ సి ఓ సుబ్బారెడ్డి, వైద్య సిబ్బంది ఆశాలు,వైవియస్ స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం మునెమ్మా అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎస్.వి.యూనివర్సిటీలో రైజింగ్ స్టార్స్ అవార్డుల కార్యక్రమం

– విశ్వం విద్యార్థుల ప్రతిభకు జాతీయ గుర్తింపు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైజింగ్ స్టార్స్ – 2026 అవార్డుల కార్యక్రమంలో విశ్వం విద్యార్థులు తమ అసాధారణ ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు సాధించారు. అకాడమిక్స్,క్రీడలు,చిత్రలేఖనం మరియు మోడలింగ్ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టి.రెడ్డి కుమారి,జె.నీరజ,కె.సంగీత మరియు కె.హఫ్సాలకు యూనివర్సిటీవైస్‌చాన్సలర్‌ప్రొఫెసర్ నర్సింగరావు చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను వైస్ చాన్సలర్ ప్రశంసిస్తూ,భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్వం కళాశాల చైర్మన్ మలిపెద్ది ప్రభాకర్ రెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.రఘునాథరెడ్డి,అధ్యాపకులు సుధాకర్ తదితరులు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు.విశ్వం విద్యార్థులు సాధించిన ఈ విజయాలు కళాశాల ప్రతిష్టనుమరింత పెంచాయని అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

# కిడ్నాప్ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

– ఆర్ఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్




**కడప మేజర్‌న్యూస్ :** తిరుపతి నగరం లోని మోహన్ బాబు యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలపై ఆందోళన చేస్తున్నటువంటి విద్యార్థి సంఘ నాయకులను కిడ్నాప్ చేసిన మోహన్ బాబు బౌన్సర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కడప నగరం లోని స్థానిక ఐటిఐ సర్కిల్ వద్ద బుధవారం నాడు నిరసన చేశారు, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండంనాటి ప్రశాంత్ మాట్లాడుతూ తిరుపతి నగరంలోని మోహన్ బాబు యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనకు సిద్ధమైన విద్యార్థి సంఘ నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, యూనివర్సిటీ నాయకుడు వినోద్ లను దారి మధ్యలో మోహన్ బాబు యూనివర్సిటీ బౌన్సర్లు అడ్డుకొని వారిపై దాడి చేసి కిడ్నాప్ చేసి తమ వాహనాల్లో తీసుకెళ్లడం దారుణం అని వారు తెలిపారు,మోహన్‌బాబుయూనివర్సిటీలో విద్యార్థుల నుండి వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ అనేక అక్రమాలకు పాల్పడు తుండటంతో యూనివర్సిటీయాజమాన్యంపైచర్యలు తీసుకోవాలనివిద్యార్థిసంఘాలఆధ్వర్యంలోకలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనకు సిద్ధమైన సమయంలో ఇలా జరగడం దారుణమన్నారు. యూనివర్సిటీలో జరిగిన తప్పును సరిదిద్దుకో కుండామోహన్‌బాబు యూనివర్సిటీ యాజమాన్యం ఇలా దౌర్జన్యాలకు పాల్పడటం సిగ్గుచేటని వారు అన్నారు. పోలీసులు వెంటనే స్పందించి ఈ ఘటన వెనుక ఎవరు ఉన్న కఠినంగా వ్యవహరించి క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలోవిద్యార్థి యువజన సంఘాలను కలుపుకొనిరాష్ట్రవ్యాప్తంగాఆందోళనలు చేపడతామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు కొండయ్య యాదవ్, కిరణ్, ప్రమోద్, సందీప్ తదితరులు పాల్గొన్నారు..

# మహాసభలను జయప్రదం చేయాలి

– ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** 12వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటియూసిజిల్లాఅధ్యక్షుడుగుంటి వేణుగోపాల్ పిలుపునిచ్చారు. బుధవారం తాళ్లపల్లి పిహెచ్సిలో ఆశా కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 105 ఏళ్ల నుంచి నిరంతరం కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్న ఏకైక కార్మిక సంఘం ఏఐటియూసి అని అన్నారు. వివిధ హక్కులు, కార్మిక చట్టాలను సాధించుకున్న ఏఐటియూసి జిల్లా మహాసభలను కడప నగరంలో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ బోర్డునుఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. ఆశా, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులకు, ఆర్పీలకు, యానిమేటర్లకు కనీస వేతనం కింద రూ.26 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. అలాగే హమాలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈనెల 22న భారీ బహిరంగ సభ జరుగుతుందని, పెద్దఎత్తునకార్మికవర్గాలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శోభారాణి, మమత, గౌతమి, పార్వతి తదితర ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 సమ్మెకు సమాయత్తంగా ఎల్ఐసి సిబ్బంది నిరసన ప్రదర్శన

– విదేశీ బీమా కంపెనీలు దేశంలోకి వద్దు – ఎల్ఐసిలో నూతన నియామకాలు చేపట్టాలి – ఎల్ఐసి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రఘునాథ రెడ్డి



**కడప సిటీ మేజర్‌న్యూస్ :** దేశంలోకి విదేశీ బీమా కంపెనీల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తూ, ఎల్ఐసి లో నూతన నియామకాలు చేపట్టాలని, సిబ్బంది అందరికీ పాత పెన్షన్ స్కీమ్ వర్తింపజేయాలని కోరుతూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి అన్నారు. స్థానిక డివిజనల్ కార్యాలయం ఎదుట డివిజన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ ఆధ్వర్యం లో నిరసన ప్రదర్శనను ఉద్దేశించి మాట్లాడుతూ రఘునాథ్ రెడ్డిలి ఎల్ఐసిలో తన వాటా షేర్లను మరోసారి అమ్మేందుకు ప్రభుత్వం సిద్ధపడు తోందని, దీనిని తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఎల్ఐసి, జిఐసి సంస్థలను బలోపేతం చేయడానికి బదులు కేంద్ర ప్రభుత్వం బయటి వాళ్లను ఎల్ఐసి ఎండిగా నియమించడం తప్పని అన్నారు. 4 సాధారణ ప్రభుత్వ బీమా కంపెనీలను విలీనం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఐఆర్‌డి ఏ ప్రైవేట్ బీమా కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. లేబర్ కోడ్స్ అమలు ఆపాలనీ, ఎల్ఐసిలో 86 శాతం మంది ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్న కు గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో అక్బర్, వారిజాతమ్మ, పర్వీన్, నసీరుల్లా, రత్నకిషోర్, శ్రీకృష్ణ, శ్రీవాణి, లీలాలక్ష్మి, శశికళ, నెల్సన్, అజయ్, అయ్యవారు రెడ్డి, రాజు, కుమార్, సాదక్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత గ్రామానికి స్మశాన వాటికకు దారి చూపండి



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** బుధవారం రైల్వేకోడూరు మండలం మాధవరం పోడు గ్రామపంచాయతీ అరుంధతి వాడ నివాసులకు స్మశాన వాటికకుపోవడానికి దారి చూపించాలని ఆ గ్రామ ప్రజలతో కలిసి రెవిన్యూ తహసిల్దార్ అమర్నాథ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భారతకమ్యూనిస్టుపార్టీసిపిఐకోడూరుమండలకార్యదర్శి దార్ల రాజశేఖర్ మాట్లాడుతూ గత ఐదునెలల నుండి స్మశాన వాటిక దారి ఇతరుల ఆక్రమణ కు గురి అయినదని అనేక దఫాలుగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలోగ్రామస్తులను కలుపుకొని అర్జీ రూపంలో తహసిల్దార్‌కి ఇవ్వడం జరిగిందన్నారు.అప్పటివారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని దళిత గ్రామ స్మశానం పైన ఏమాత్రం స్పందించకపోవడం రెవిన్యూ యంత్రాం గానికే చెడ్డ పేరని ఆయన అన్నారు. తక్షణమే ఆక్రమణకు గురైన స్మశాన వాటికకు దారి చూపించాలని లేనిపక్షంలోఫిబ్రవరి 20వతేదీనుండి స్థానిక రెవెన్యూ తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక దళితులను కలుపుకొని సామూహిక నిరాహార దీక్ష చేస్తామని ఆయన హెచ్చరించారు.

# మరణించిన మాజీ సైనికులకు నివాళి



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** మాజీ సైనికుడు రమణ రాజు అనారోగ్య కారణాల వలన మరణించడంతో అతని అంత్యక్రియలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా డిఫెన్స్ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రొద్దుటూరు డివిజన్ తరపున అధ్యక్షుడు నేట్ల బాల వీరా రెడ్డి,సెక్రటరీ శంకర్ రెడ్డి, అడ్వయిజరు నెల్సన్, మాజీ సైనికులు వీర నారీ మణులు, బంధుమిత్రాదులు పాల్గొని నివాళులు అర్పించారు. అదేవిధంగా జమ్మలమడుగు దగ్గరకన్నెలురుగ్రామంలో స్వర్గీయ మాజీ సైనికుడు రవీంద్రనాథ్ ఠాగూర్ గారి అంత్యక్రియల్లో మన డిఫెన్స్‌ఎక్స్‌సర్వీస్‌మెన్ అసోసియేషన్ ప్రొద్దుటూరు డివిజన్ లోని మాజీ సైనికులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతి చెందిన మాజీ సైనికుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రభుత్వం ద్వారా రావాల్సిన అన్ని బెనిఫిట్స్ (ఫినరల్ గ్రాంట్,రికార్డు ద్వారా రావాల్సిన నిధులు, క్యాంటీన్ ద్వారా రావాల్సిన నిధులు, భీమా మోవా) తొందరగా తెప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నేట్ల బాల వీరారెడ్డి, సెక్రటరీ శంకర్ రెడ్డి, అడ్వయజరు నెల్సన్,మెంబర్స్‌సింగమ్ శివారెడ్డి,కుమ్మటి కేశవరెడ్డి, సహదేవరెడ్డి,యంవీరమణయ్య, శ్రీనివాసులు,సహదేవరెడ్డి,కే యం షరీఫ్, సుబ్బరాయుడు, బాల నాగిరెడ్డి, జీ యన్ గురివిరెడ్డి, ఎ బాబు, గంగిరెడ్డి, డి విజయకుమార్, రామ క్రిష్ణయ్య, కాస కేశవరెడ్డి,శివకుమార్,మాజీసైనికులు పాల్గొన్నారు

# అమ్మవారిశాలలో 2 రోజుల పాటు ప్రవచనాలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవస్థానం (అమ్మవారిశాల)లో శనివారం, ఆదివారం సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకు కేంద్ర సంగీత నాటక అకాడమి అవార్డు గ్రహీత మరియు భగవద్గీత ఫౌండేషన్ చైర్మెన్ అయిన బ్రహ్మశ్రీ డాక్టర్ యల్. వి. గంగాధర శాస్త్రి ఆధ్వర్యంలో గీత జ్ఞాన యజ్ఞంలా నిత్య జీవితంలో భగవద్గీత, ఘంటశాల భక్తి గీతాలు, అన్నమాచార్య కీర్తనలు, విశ్వరూప దర్శన యోగంపై విశేష ప్రవచనాలు జరుగుతాయని ఆర్యవైశ్య సభ వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# కడప ఉక్కు కోసం పోరాడుదాం – కేంద్రం మరోమారు మోసం

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌లో కడప ఉక్కు పరిశ్రమకు ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకపోవడం దారుణమని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ విమర్శించారు. కడప ఉక్కు ప్రాజెక్టుపై కేంద్రం మరోసారి మోసం చేసిందని ఆయన ఆరోపించారు.కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ బుధవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కడప జిల్లా కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రతులను దహనం చేస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర విభజన హామీలలో ప్రధానమైనది కడప ఉక్కు పరిశ్రమ అని, అయితే ఆ హామీని కేంద్రం పూర్తిగా విస్మరించిందన్నారు. గడిచిన అనేక పార్లమెంట్ సమావేశాల్లో కూడా కడప ఉక్కు ప్రాజెక్టుకు నిధులు కేటాయించలేదని తెలిపారు. కనీసం తాజా బడ్జెట్ సమావేశాల్లో అయినా నిధులు కేటాయిస్తారనే ఆశ కూడా నెరవేరలేదన్నారు.ఉక్కు పరిశ్రమ స్థాపితమైతే వలసలు తగ్గడంతో పాటు వేలాది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. ఇంత ప్రాముఖ్యత కలిగిన ప్రాజెక్టును విస్మరించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ అభివృద్ధిని కూడా సమానంగా పరిగణించాలన్నారు. స్థానిక ఎంపీలు కేంద్రాన్ని గట్టిగా నిలదీసి కడప ఉక్కు ప్రాజెక్టుకు నిధులు రాబట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు పెద్దన్న, నగర నాయకులు నిర్మల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా హ్యూమన్ రైట్స్ ప్రతినిధుల నియామకం..

**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ చైర్మన్ తాళ్లూరి ప్రసన్న కుమార్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విజిలెన్స్ సెల్ చైర్మన్ తనకంటి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అన్నమయ్య జిల్లా హ్యూమన్ రైట్స్ ప్రతినిధులను నియమించడం జరిగింది. తంబళ్లపల్లె మండలానికి చెందిన జి. మహేష్ రెడ్డి యాంటీ కరప్షన్ సెల్ స్టేట్ డైరెక్టర్ గా, ములకలచెరువు మండలానికి చెందిన పంజాని వన్నప్ప విజిలెన్స్ సెల్ జిల్లా డైరెక్టర్‌గా, ఎం.సదాశివప్ప యాంటీ కరప్షన్ సెల్ జిల్లా డైరెక్టర్‌గా, బి.ప్రియాంక జిల్లా మహిళా చైర్ పర్సన్గా,బి.కొత్తకోటమండలానికిచెందినమునగ శెట్టి ఆదినారాయణ విజిలెన్స్ సెల్ డిస్టిక్ డైరెక్టర్ గా పిటీఎం మండలానికి చెందిన కే.శ్రీకాంత్ రెడ్డి పబ్లిక్ రిలేషన్ సెల్ జిల్లా చైర్మన్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# విద్యార్థి సంఘాల నాయకులను కిడ్నాప్ చేసిన మోహన్ బాబునీ అరెస్టు చేయాలి

– మోహన్ బాబు యూనివర్సిటీ రద్దు చేయాలి – అఖిల భారత విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ డిమాండ్

**కడప మేజర్ న్యూస్ :** తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీలో అక్రమాలు జరుగుతున్నాయని వాటిని వెలికితీయాలని విద్యార్థులకు న్యాయం చేయాలని గత కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్న నాయకుల పైన మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం మోహన్ బాబు,అతని కుమారుడు మంచు విష్ణు ఎస్ఎఫ్ఐ నాయకులు తిరుపతి కలెక్టరేట్ వద్ద ఆందోళన చేయడానికి వెళ్లిన ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా కార్యదర్శి అక్బర్,ఎస్వీ యూనివర్సిటీ నాయకులు వినోద్ లను దారిలో అడ్డగించి మోహన్ బాబు యూనివర్సిటీ బౌన్సర్లు కిడ్నాప్ చేయడం జరిగిందని ఇది మోహన్ బాబు అతని కొడుకు విష్ణు ఆదేశాలతోనే జరిగిందని కిడ్నాప్ చేసిన వారిని విడిచిపెట్టాలని కిడ్నాప్ కు పాల్పడిన వారికి కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఏఐఎస్యు రాష్ట్ర కమిటిగా డిమాండ్ చేస్తున్నామని అఖిల భారత విద్యార్థి సంఘం రాష్ట్ర



అధ్యక్షుడు జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో తప్పును ఎత్తిచూపే అధికారం అందరికీ ఉన్నదని ఆ తప్పును సరిదిద్దుకోవాలె కానీ ఇలా దాడులు, కిడ్నాప్ లకు పాల్పడటం దారుణం అన్నారు. మోహన్ బాబు యూనివర్సిటీలో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని అనేక అక్రమాలు జరుగుతున్నాయని విద్యార్థులు అనేకమార్లు అందరి దృష్టికీ,విద్యార్థి సంఘాల నాయకులు దృష్టికి తెచ్చారని ఆ సమస్యలుపై మోహన్ బాబు యూనివర్సిటీలో అక్రమాలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి అనేక మార్లు విద్యార్థి సంఘాలుగా ఫిర్యాదులు చేయడం జరిగిందని ఉన్నత విద్యాసండలి కూడా మోహన్ బాబు యూనివర్సిటీ లో అక్రమాలు జరిగాయని భారీ జరిమానా విధించిన సంఘటనలు ఉన్నాయని అన్నారు. మోహన్ బాబు సినిమాలో విలన్ లాగానే నిజ నీజితంలో కూడా విలనే అన్నారు. విద్యార్థి సంఘం నాయకులు అక్బర్,వినోద్ లకు ఏమి జరిగిన మోహన్ బాబు,కుమారుడు విష్ణు ఇద్దరిది బాధ్యత అన్నారు. తలనమే కిడ్నాప్ అయినా వారిని విడిచిపెట్టాలని కిడ్నాప్ చేసిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేసి బాధ్యులని అరెస్టు చేయాలని మోహన్ బాబు యూనివర్సిటీ లో అక్రమాలు వెలికి తీయాలని ఏఐఎస్యుగా డిమాండ్ చేస్తున్నామని లేకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మధుసూదన్ రెడ్డి అన్నారు. పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై 2 గా మధుసూదన్ రెడ్డి బుధవారం స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పేకాట మట్కా జూదం లాంటి సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు పోలీస్ స్టేషన్లో కొచ్చే ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూస్తామన్నారు పులివెందుల మండల ప్రజల గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఏమైనా సమస్యలు ఉన్న పోలీసుల అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు

# మండిపల్లి సోదరుల కృషి మరువలేనిది

ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో తీరిన నీటి సమస్య

**గాలివీడు,మేజర్ న్యూస్;** గాలివీడు మండలం నూలువీడు పంచాయతీ అలుగుంటివారిపల్లెకు గత కొన్ని సంవత్సరాలుగా త్రాగునీటి సమస్య ఎదుర్కొంటున్నారు. దీనికంత టీ కారణం త్రాగి నీటిపూరు సంబంధించి ట్రాన్స్ఫార్మర్ లేకపోవడమే. మంచినీటి బోరు వేశారే గాని దానికి సంబంధించి ట్రాన్స్ఫార్మర్నుఏర్పాటుచేయలేదు. గత 15 సంవత్సరాల క్రితమే మంచినీటి బోరును వేశారు కానీ ఆనాటి నుంచి నేటి వరకు ఆ మంచినీటి బోరుకు ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటుచేసిన దాఖలాలు లేవు. దీనితోఆ గ్రామ ప్రజలు తీవ్ర మంచినీటి సమస్యను ఎదుర్కొంటూఉన్నారు. ఈవిషయాన్ని గ్రామ ప్రజలు మాజీ ఎంపిటిసి పొట్టి పార్వతమ్మ ఆధ్వర్యంలో అందరూ కలిసి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి వారి సోదరుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డికి విన్నవించుకున్నారు. వారి విన్నపాన్ని ఆలకించిన మంత్రి సోదరులు వెంటనే సంబంధిత ట్రాన్స్కో అధికారులకు సమస్యను తెలియజేసి ఆ గ్రామానికి విద్యుత్ ట్రాన్స్ఫార్మాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా ఆ ట్రాన్స్ఫార్మర్‌కు అయ్యే ఖర్చును కూడా మంత్రి సోదరులు పెట్టుకున్నారు. ఎన్నో సంవత్సరాలగా మంచినీటిబోరుకు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని గత వైసిపి ప్రభుత్వం ప్రజా ప్రతినిధులందరికీ విన్నవించుకున్నామని ఎవరు పట్టించుకోలేదని గ్రామ ప్రజలు తెలియజేశారు. ప్రస్తుతంమంత్రికృషితోమాగ్రామానికి ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసి మంచిని సమస్యను తీర్చారని వారికికృతజ్ఞతలుతెలియజేస్తున్నామని పేర్కొన్నారు.



# పెరుగుతున్న క్యాన్సర్ కేసులు

# ముందస్తు జాగ్రత్తలతోనే ప్రాణ రక్షణ

డాక్టర్ ప్రసన్నకుమార్




**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని ప్రముఖ వైద్యుడు డాక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఇటీవలి కాలంలో క్యాన్సర్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ. హెచ్. ఓ )తాజా విశ్లేషణ ప్రకారం ప్రతి 10లో 4 కొత్త క్యాన్సర్ కేసులు నివారించవచ్చని ఆయన తెలిపారు. అంటే సుమారు 40 శాతం కేసులు జీవనశైలి మార్పుల ద్వారా తగ్గించే అవకాశాలు ఉన్నాయని వివరించారు.ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దేను జరుపుకుంటూ, ప్రజల్లో అవగాహన పెంచడం, ముందస్తు గుర్తింపు మరియు నివారణకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. యువతలో, ముఖ్యంగా మహిళల్లో కూడా క్యాన్సర్ ప్రమాదం పెరుగుతోందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ వంటి తీవ్రమైన రకాల కేసులు కూడా అధికంగా నమోదవుతున్నట్లు వెల్లడించారు.

క్యాన్సర్‌కు ప్రధాన కారణాలు:పొగాకు సేవనం, మద్యం అలవాటు, ఫాస్ట్ ఫుడ్ మరియు అధిక ప్రాసెస్డ్ ఆహారం, వ్యాయామం లేకపోవడం, వాయు కాలుష్యం వంటి జీవనశైలి అంశాలు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతున్నాయని తెలిపారు. ఆహారంపై జాగ్రత్త:ప్రాసెస్డ్ మాంసాహారం (సాసేజ్, బేకన్, హాట్‌డాగ్స్), అధిక చక్కెర పదార్థాలు, ఎక్కువగా కాల్చిన లేదా భగ్గి చేసిన ఆహారం, మద్యం వంటి వాటిని తగ్గించాలని ఆయన సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారం:పండ్లు, కూరగాయలు, పప్పులు, బేరీస్, గ్రీన్ టీ, నట్స్ వంటి ఆహారం తీసుకోవడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని ఆయన తెలిపారు. ముఖ్య సూచనలు:క్యాన్సర్‌ను పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోయినా, ముందస్తు వైద్య పరీక్షలు, సమయానికి స్క్రీనింగ్, ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు సరైన ఆహారం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని డాక్టర్ ప్రసన్నకుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కుసుమకుమారి, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి గ్రామ కమిటీ అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నిక..

**పెద్ద తిప్ప సముద్రం మేజర్ న్యూస్ :** పెద్దతిప్ప సముద్రం మండలంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆదేశాలతో వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం పెద్ద తిప్ప సముద్రం మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కటికిపల్లి నారాయణస్వామి. బీసీ కమిటీ అధ్యక్షుడు ఎస్. వెంకటరమణ. ఎస్సీ విభాగం అధ్యక్షుడు పి.నారాయణస్వామి. యువజన విభాగం మంజునాథ. సిద్దే రమాదేవి మహిళా విభాగం అధ్యక్షురాలు. డి శ్రీనివాసులు ఐటి విభాగం పి రామచంద్ర సోషల్ మీడియా. అదేవిధంగా మధ్య గారి పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి. బీసీ విభాగం అధ్యక్షులు బి రామచంద్ర. మైనార్టీ విభాగం అధ్యక్షుడు బి.రెడ్డి భాష. సోషల్ మీడియా విభాగం




జి గోవర్ధన్ రెడ్డి. విద్యార్థి విభాగం సి విజయవర్ధన్ రెడ్డి. ఐటి విభాగం పి.గణేష్ మహిళా విభాగం అధ్యక్షురాలు కె సుకన్య. రైతు విభాగం అధ్యక్షుడు కే. చంద్రశేఖర్. రైతు విభాగం ప్రధాన కార్యదర్శి పులిగంటిరమణలనుఏకగ్రీవంగాఎన్నుకు న్నారు. ఈకార్యక్రమంలోఎంపీపీ జి మహమ్మద్. జెడ్పిటిసి ఉంగరాలశివన్న. మండలకన్వీనర్ కొట్టి మల్లికార్జున పిటిఎం మండల పరిశీలకులు కోటిరెడ్డి మాధవరెడ్డి. సర్పంచులునారాయణరెడ్డి. రామాంజులు. ఎంపీటీసీ కార్యం చంద్ర. బూత్ కమిటీ అధ్యక్షుడు మంజునాథ రెడ్డి. మద్దయ్య గారి పల్లి హరి. కే చంద్రశేఖర్. ప్రవీణ్ కుమార్ రెడ్డి. వాటర్ సెడ్ చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి. యువ నాయకులు టంగుటూరి చరణ్. సాదిక్ భాషా. మహబూబ్ బాషా. ఫుజల్. సద్దాం. ఎర్రకోటగిరి. బాబు. వైఎస్ ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మోహన్ బాబు యూనివర్సిటీ వైస్ చాన్సలరుపై రౌడీషీట్ ఓపెన్ చేయాలి

– మోహన్ బాబు యూనివర్సిటీని రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి – పలు విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణంలో బీసెంట్ సర్కిల్ నందు ఎస్ఎఫ్ఐ,ఎన్ఎస్ యుఐ, ఏఐఎస్ఎఫ్,వైయస్సార్ స్టూడెంట్ యూనియన్, డిబిఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో మోహన్ బాబు,మంచు విష్ణు ఫోటోలను దహనం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహ,ఎన్.ఎస్.యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమృత్ తేజ,వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ కూమార్లు మాట్లాడుతూ మోహన్ బాబు యూనివర్సిటీలో జరుగుతున్న ఫీజుల దోపిడిని ఎస్ఎఫ్ఐ నాయకులు,ఇతర విద్యార్థి సంఘాలు కలుపుకొని దశలవారిగా పోరాటాలు నిర్వ హిస్తుంటే ఆ పోరాటాలు ద్వారా ప్రభుత్వానికి 27 కోట్ల రూపాయలు విద్యార్థులకు ఎక్కడ జమ చేయాల్సి వస్తుందోనని యాజమాన్యం ఎస్ఎఫ్ఐ నాయకత్వాన్ని పూర్తిగా కిడ్నాప్ చేసి భయపెట్టి హత్య చేయాలని,పథకం ప్రకారమే మోహన్ బాబు యూనివర్సిటీ బౌన్సర్లు కిడ్నాప్ చేయడం జరిగింది. యూనివర్సిటీ యాజమాన్యం గతంలో మోహన్ బాబు కూడా మీడియాపైన దాడి చేసి ఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. శాంతి భద్రతలకు విగాతం కలిగించిన మోహన్ బాబు యూనివర్సిటీపై,పిఆర్ఓ సతీష్‌పైరౌడీషీట్,పీడియాక్ట్‌పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,మోహన్ బాబు కళాశాలలో జరుగుతున్న ఫీజుల దోపిడీపైన, కిడ్నాప్ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడం అంటే ప్రైవేట్ డిఎండీ యూనివర్సిటీ లకు రాష్ట్ర ప్రభుత్వం కొమ్ము కాస్తుందా అని ప్రశ్నించారు. హోంమంత్రి కిడ్నాప్



వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సాయి కుమార్,డిబిఎస్ఎఫ్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భాను,ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆఫ్రిద్,ప్రేమ్ కుమార్,సంతోష్,బన్నీ విద్యార్థి సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.




## సి.ఎన్.ఆర్ డిగ్రీ కళాశాల బి.ఎస్.సి విద్యార్థుల కృషి విజ్ఞాన విస్తరణ పర్యటన

**పీలేరు మేజర్ న్యూస్ :** సి.ఎన్.ఆర్ డిగ్రీ కళాశాల బి.ఎస్.సి విద్యార్థులు కలికిరిలోని కృషి విజ్ఞాన కేంద్రం (ఖంఖ)ను అధ్యయన పర్యటనగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల నిర్వహణ, సేంద్రియ వ్యవసాయం, నేల ఆరోగ్యం, సూక్ష్మ పోషకాల ప్రాముఖ్యత తదితర అంశాలపై కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు విస్తృత అవగాహన కల్పించారు.పంట ఉత్పత్తి పెంపు, రైతుల ఆదాయం పెంచడంలో ఆధునిక సాంకేతికతల పాత్ర ఎంత ముఖ్యమో శాస్త్రవేత్తలు వివరించారు. అలాగే ఉద్యాన పంటలు, కూరగాయల సాగు, సమగ్ర వ్యవసాయ విధానాలపై ప్రాయోగిక శిక్షణ అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మష్రూమ్ సాగు విధానాలపై కూడా ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. మష్రూమ్‌ల పోషక విలువలు, తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందే అవకాశాలు, సాగుకు అవసరమైన ముడి పదార్థాలు, ఉష్ణోగ్రత--తేమ నిర్వహణ, వ్యాధులు మరియు నివారణ చర్యలను వివరించారు. ఇంటి వద్దనే మష్రూమ్ సాగు ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించుకోవచ్చని శాస్త్రవేత్తలు సూచించారు.ఈ అధ్యయన పర్యటన ద్వారా విద్యార్థులకు వ్యవసాయ రంగంపై ప్రాయోగిక జ్ఞానం పెరిగిందని కళాశాల అధ్యాపకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బోధి షావలి, నాగార్జున, కృషి విజ్ఞాన కేంద్ర సిబ్బంది డాక్టర్ శ్రీనివాసులు డాక్టర్ పేరు సాహెబ్ డాక్టర్ మాధురి విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 4 ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా బుధవారం సంబేపల్లి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ క్యాన్సర్ వ్యాధి పై అవగాహన కల్పిస్తూ క్యాన్సర్ వ్యాధికి వ్యతిరేకంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి అనేది ముఖ్యంగా భారత్ వంటి దేశాల్లో ఈ సమస్య అధికంగా ఉందని పేదరికం, పోషకాహార లోపం, రసాయనిక ఆహార పదార్థాల వినియోగం,పొగాకు వాడకం,పర్యావరణ కాలుష్యం దీనికి ప్రధాన కారణాలన్నారు. తద్వారా పేదవారు కార్మికులలోని స్త్రీలు బ్రెస్ట్ క్యాన్సర్ తోనూ, పురుషులు నోటి క్యాన్సర్ తోనూ జీవితాలను కోల్పోతున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యం రాజ్యాంగం కల్పించిన హక్కుగా ప్రభుత్వమే ప్రతి మండల స్థాయిలో కాన్సర్ పై అవగాహన కల్పించాలని,అలాగే ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని మందులు అందజేయాలని,అందుకు నైపుణ్యం కలిగిన వైద్య సిబ్బందిని నియమించాలన్నారు. విద్యార్థులైన మీరంతా మీకుటుంబ సభ్యులలో పొగాకు వాడకం, పర్యావరణ పరిరక్షణ,పోషకాహార లోపం గురించి అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుశీల, అంజనమ్మ , రమణయ్య ,కిరణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి జ్ఞాపకార్థం అన్నదానం

బి.కొత్తకోట,మేజర్ న్యూస్: తమ స్నేహితుడి అకాల మరణం తోటి స్నేహితులకు తీరని శోకాన్ని మిగిల్చింది.అతడి రెండవ జయంతిని స్నేహితులు ఘనంగా నిర్వహించారు.బుధవారం బి.కొత్తకోట పట్టణంలోని జ్యోతి చౌక్ నందు స్నేహితుడు జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించి స్నేహానికి సరైన నిర్వచనం చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా స్నేహితుడు రూపం మరువలేనిది,మా స్నేహం తిరుగులేనిది,మా స్నేహితుడితో గడిపిన జ్ఞాపకాలతో అనుక్షణం బాధపడుతూనే ఉన్నామంటూ స్నేహితులు కన్నీటిపర్యంతమన్నారు.జస్వంత్ ను తలుచుకుంటూ పుట్టినరోజు సందర్భంగా తల్లితండ్రి మరియు కుటుంబ సభ్యులతో కలిసి తండ్రి రమణ స్నేహితులందరూ కలిసి స్నేహితుడు జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు అల్తాఫ్,గౌస్,శ్రావణ్,సయ్యద్,నరేష్,వినయ్,నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# అర్ధరాత్రి టూరిజం మరుగుదొడ్ల కూల్చివేత

**- నిబంధనలు పాటించకుండా కూల్చివేతలు - ఎవరికోసం ఈ కూల్చివేతలు**



**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్.** ఆదివారం అర్ధరాత్రి బ్రహ్మంగారి ఆలయం ఎదురుగా లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన టూరిజం శాఖ మరుగుదొడ్లను అక్రమంగా కూల్చివేసిన వైనం వెలుగులోకి వచ్చింది..2010లో డాక్టర్ డి ఎల్ రవీంద్రారెడ్డి మంత్రిగా పనిచేస్తున్నప్పుడు బ్రహ్మంగారిమఠం అభివృద్ధి కోసం కోటి 66 లక్షలు నిధులు తో కేంద్ర ప్రభుత్వం టూరిజం ద్వారా పాడుబడ్డ ఆ ప్రాంతాన్ని బాగు చేసి హాట్స్ ధ్యాన మందిరం పిల్లల పార్కు మరుగుదొడ్లు పచ్చికను ఏర్పాటు చేశారు. అప్పట్లో ఆ నిర్మాణం మఠానికే తలమానికంగా మారింది. అనంతరం వాటిని బాగోగులు చూసుకునేందుకు ప్రభుత్వం బ్రహ్మంగారి మఠానికి అప్పగించారు. పార్క్ లోకి వచ్చిన యాత్రికులకు ఈ మరుగుదొడ్లు ఉపయోగపడేది. వాటిని కూలగొట్టడంపై హిందూ సంఘాలు భారతీయ జనతా పార్టీ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి . ఒక కట్టడాన్ని నిర్మించ లేనప్పుడు కూలగొట్టే అధికారం ఎవరిచ్చారు అని ప్రశ్నిస్తున్నారు. నిబంధన ప్రకారం ప్రభుత్వం నిర్మించిన ఏ కట్టడాన్ని అయినా కొల్చాలంటే క్వాలిటీ కంట్రోల్ అధికారులు సర్టిఫై చేయాల్సి ఉంటుంది ఇది ప్రజలకు ఉపయోగపడదని లేకుంటే కూలిపోతుందని వినియోగించవద్దని చెప్పాల్సి ఉంటుంది అలా కాకుండా రోడ్డు మధ్యలో ఉండి ప్రజా రవాణాకు ఇబ్బంది అయిన పక్షంలో కూలగొట్టవచ్చు అవేమీ లేకుం డా ఎవరికి అడ్డురాని నిర్మాణాన్ని కూల కొట్టడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ఏ కొందరికో మేలు చేసేందుకు మరి కొందరి అవసరాలు తీర్చేందుకే ఇలా చేశారని జనం చర్చించుకుంటున్నారు. త్వరలో కూల్చివేతలపై జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు చంద్రబాబు రెడ్డి పేర్కొన్నారు.

# అన్నమయ్య జిల్లా రైతులకు సాంకేతికత ఆధారిత అవకాశాలు



**కేవి పల్లి మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026--27 కేంద్ర బడ్జెట్ లో వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు ఇచ్చిన ప్రాధాన్యం అన్నమయ్య జిల్లా రైతులకు మేలు చేసే విధంగా ఉందని ప్రకృతి వ్యవసాయ నిపుణులు బోధి షావలి అభిప్రాయపడుతున్నారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి సుమారు రూ.1.62 లక్షల కోట్ల కేటాయింపులు చేయడం విశేషం.అన్నమయ్య జిల్లా ప్రధానంగా మామిడి, వేరుశనగ, వరి, టమాట, వంటి పంటలకు ప్రసిద్ధి చెందింది. బడ్జెట్‌లో ప్రకటించిన సాంకేతికత ఆధారిత వ్యవసాయ విధానాలు జిల్లా రైతుల దిగుబడులు పెంచే దిశగా ఉపయోగపడతాయని భావిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన "భారత్--విస్తార్ అనే ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవసాయ వేదిక ద్వారా రైతులకు వాతావరణ సమాచారం, పంటల సాగు సలహాలు, పురుగు--రోగ నియంత్రణ సూచనలు స్థానిక భాషలో అందనున్నాయి. దీని వల్ల సాగు ఖర్చులు తగ్గి, ఉత్పాదకత పెరిగే అవకాశముంది. అదేవిధంగా పశుసంవర్ధక, డెయిరీ, మత్స్యరంగాలకు నిధుల పెంపు చేయడం వల్ల అన్నమయ్య జిల్లాలోని పశుపాలక రైతులకు అదనపు ఆదాయ అవకాశాలు లభించనున్నాయి. ఎరువుల సబ్సిడీ కొనసాగించడం రైతులకు ఊరటనిచ్చే అంశంగా మారింది.అయితే, పంటల బీమా పథకం మరియు వ్యవసాయ పరిశోధన నిధుల్లో స్వల్ప తగ్గుదల ఉండటంపై రైతు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కనీస మద్దతు ధర (మీూ) మరియు మార్కెటింగ్ సంస్కరణలపై మరింత స్పష్టత అవసరమని వారు అభిప్రాయపడుతున్నారు.

మొత్తంగా, కేంద్ర బడ్జెట్ 2026--27 వ్యవసాయ రంగంలో సాంకేతికత, అనుబంధ రంగాలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంపై దృష్టి సారించినప్పటికీ, సంప్రదాయ పంట రైతులకు మరింత బలమైన మద్దతు అవసరమని బోదేషావలి అభిప్రాయపడ్డారు.

# ఆసక్తికరంగా రెవెన్యూ క్లినిక్ నిర్వహణ

**- పలు సమస్యలకు పరిష్కారం**

చిట్వేలి, మేజర్ న్యూస్; చిట్వేలి లో ఎప్పుడూ లేని విధంగా ఆసక్తికరంగా రైతులకు ప్రజలకు వారి సమస్యలకు పరిష్కారం కొరకు తిరుపతి, డివిజన్ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ బి, రామ మోహన్, ఆధ్వర్యంలో రెవెన్యూ క్లినిక్ నిర్వహణ విజయవంతంగా జరిగింది. బుధవారం, చిట్వేలి మండల కేంద్రంలోని డి ఆర్ డి ఏవెలుగు కార్యాలయ భవనంలో రెవెన్యూ క్లినిక్ నిర్వహించారు. ప్రజల నుండి భూ సమస్యలు పట్టాదారు పాస్ పుస్తకాలు. రికార్డుల సవరణ, సర్వే సంబంధిత సమస్యలు వారసత్వ, దరఖాస్తులు ఆధార్ సీడింగ్ తదితర రెవెన్యూ అంశాలపై ప్రజల నుండి 34 వినతి పత్రాలు రెవిన్యూ డివిజనల్ అధికారి రామమోహన్, స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న ప్రతి అర్జీని ముందుగా రిజిస్టర్లో నమోదు చేసి అనంతరం ఆన్లైన్లో నమోదు చేశారు. అర్హత కలిగిన వారిని వారి సమస్య పరిష్కారమయ్యే దిశగా వాటిపై తగిన ఆదేశాలు జారీ చేయడంతో పాటు మిగిలిన కేసులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆర్డిఓ సూచనలు చేశారు. అర్జీదారుడు సమస్యలను నేరుగా ఆయనే విని పరిష్కార మార్గాలు చూపడం ద్వారా రెవెన్యూ క్లినిక్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని ఆర్డిఓ తెలియజేశారు. రెవెన్యూ క్లినిక్ అన్న నామకరణం జిల్లా సర్వోన్నతాధికారి ఆదేశాల మేరకే ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు. ఎప్పుడు లేని విధంగా ఇలాంటి కార్యక్రమాలు రికార్డులతో సహా మండలంలోని రెవిన్యూఅన్ని స్థాయి అధికారులు వారి వారి రికార్డులను తీసుకొని పంచాయతీల వారీగా అక్కడే ఉండడం రెవెన్యూ క్లినిక్ విజయవంతంగా ముగిసింది. సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన ప్రజలు రైతులు యొక్క కార్యక్రమానికి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పీ స్పందన, మండల సర్వేర్ త్యాగరాజు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నిఖిల్ కుమార్, గ్రామ సర్వేలు, వీఆర్వోలు, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, వీఆర్ఏలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## దమ్మనపల్లిలో మీ భూమి- మీ హక్కు కార్యక్రమం

పోరుమామిళ్ల మండలంలోని దమ్మనపల్లి గ్రామ సచివాలయంలో బుధవారం తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మీ భూమి- మీ హక్కు కార్యక్రమం నిర్వహించారు. రీ సర్వే కార్యక్రమం పూర్తయిన దాదాపు 175 మంది లబ్ధిదారులకు ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలను ఆయన అందించారు. అనంతరం రైతులకు సమావేశం నిర్వహించి ఏవైనా భూ సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని తాసిల్దార్ తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### - ఈ-ఆటోను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



సంబేపల్లి మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సంబేపల్లి మండలం, పిఎన్ కాలనీలో మండలానికి కేటాయించిన ఈ ఆటోను బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య వ్యర్థాల సేకరణకు గ్రామ పంచాయతీలలో పర్యావరణానికి తోడ్పడే విధంగా ఈ-ఆటోలను మంజూరు చేయడం జరిగిందన్నారు.

ఈ -ఆటోలు తడి,పొడి చెత్తలను వేరువేరుగా గృహాల నుండి సేకరించి చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి తరలించడం జరుగుతుందన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఇంటింటికి వచ్చే ఆటోలలో వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 కేడర్ డిఎస్పీగా ఎంపికైన చింతగింజల సాయి రాఘవకు సన్మానం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు కు చెందిన చింత గింజల సాయి రాఘవ కృషితో నాస్తి దుర్భిక్షం, పట్టుదల, ప్రణాళికబద్ధ కృషితో, సాధ్యం కానిది లేదని నిరూపించి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించి గ్రూప్-1 కేడర్ డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గా ఎంపికైన నేపథ్యంలో బుధవారం స్థానిక హోమస్పేటలోని రాష్ట్ర ఉద్యోగుల సంఘం ఆంధ్రప్రదేశ్ కార్యాలయంలో చింతగింజల సాయి రాఘవని, వారి మాతృమూర్తి సి. కళావతమ్మని రాష్ట్ర అధ్యక్షుడు ఇంజా సోమశేఖర రెడ్డి, ఉపాధ్యక్షులు గరుడాచలం, ప్రధాన కార్యదర్శి సాయికుమార్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాయి రాఘవ మాట్లాడుతూ అనుకున్నది సాధించాలంటే

ఎన్నో అపజయాలను ఓర్చుకోవాలని, అమిత సహనంతో నిరంతరం శ్రమిస్తే కచ్చితంగా జీవితం లక్ష్యం అందుకోవచ్చని తెలిపారు..ఈ కార్యక్రమంలో సంఘం ఆర్థిక కార్యదర్శి పుల్లారెడ్డి కార్యదర్శి తోళ్ళ కిరణ్, సభ్యులు రాయుడు, సిపియస్ అదనపు కార్యదర్శి జనార్దన్ రెడ్డి, కేశవరెడ్డి, శీను, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్క వ్యక్తి క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్క వ్యక్తి క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యమని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, ఎన్టీఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక శ్రీరాముల పేట వీధిలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన క్యాన్సర్ బాధితుడైన గుర్రప్పను ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, ఎన్టీఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. గుర్రప్ప తనకు వచ్చిన స్వర పేటిక క్యాన్సర్ ను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించడం వలన సరైన చికిత్సతో మరియు మనోధైర్యంతో జయించి ఆరోగ్యంతో జీవిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వ్యాధుల లాగే క్యాన్సర్లను కూడా నయం



చేయవచ్చని అయితే వాటిని ప్రాథమిక దశలోనే గమనించి సరైన చికిత్సను పొందడం వలన ఎవరైనా క్యాన్సర్ ను జయించ గలరని ఏ క్యాన్సర్ వ్యాధి కూడా ప్రాణాంతకం కాదని చెప్పారు. అయితే ధూమపానం మరియు మద్యపానం వంటి వ్యసనాలకు లోను కాకుండా, ఆహారపు అలవాట్లలో జంతు మాంసం తగ్గించి పండ్లు కూరగాయలు ఆకుకూరలను, అప్పు దినుసులనుఎక్కువగా తీసుకోవడం వలన క్యాన్సర్ వ్యాధి రాకుండా నివారించవచ్చని చెప్పారు. కొన్ని రకాల వ్యాక్సిన్లను తీసుకోవడం వలన ఉదాహరణకు హెపటైటిస్ బి, హెచ్ పి వి వాక్సిన్లు ఒక వయస్సు ప్రకారము తీసుకున్నట్లయితే ఎవరికైనా క్యాన్సర్లు రాకుండా నివారించవచ్చని చెప్పారు.అలాగే ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యక్తి క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యమని అన్నారు. ఈ బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. ఈ సందర్భంగా మునిసిపల్ మాజీ చైర్మన్ షేట్ గురివిరెడ్డి , కోటా ఓబులరెడ్డి, అధ్యాపకులు రమణ, నారాయణరెడ్డి, వేమ నారాయణ పాల్గొన్నారు.

## హనుమద్ వాహనంపై శ్రీ రంగనాథుడు



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి శ్రీ రంగనాథ స్వామి వారు శ్రీదేవి భూదేవి అమ్మవారిలతో కలిసి హనుమద్ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం శ్రీ రంగనాథ స్వామివారిని కల్పవృక్ష వాహనంపై ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని కాయ కర్పూరం సమర్పించి పూజలు నిర్వహించారు. సాయంత్రం హనుమద్ వాహనం పై కొలువుతీరిన శ్రీ రంగనాథుని ఉబయదారులు భక్తిశ్రద్ధలతో పూజించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఈవో కె.వి రమణ ఆలయ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి డాక్టర్ నాగేశ్వరరావు బృందం సాసవల చిన్నమ్మ కథ ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## రోడ్ ప్రమాద భాదితులకు సముచిత న్యాయం చేయండి

### - ఎంపి రఘునాథ రెడ్డి



నందలూరు మేజర్ న్యూస్:పార్లమెంట్ సమావేశాల సందర్భంగా రాజ్యసభ సభ్యులు ఎంపీ మేడా రఘునాథరెడ్డి పాల్గొని సభ నందు ప్రశ్నోత్తరాల సమయంలో రోడ్డు ప్రమాద భాదితులకు నగదు రహిత గోల్డెన్ అవర్ చికిత్స పథకానికి సంబంధించిన కొన్ని ప్రశ్నలను రోడ్డు రవాణా మరియు హైవేల మంత్రిని అడిగారు.ఈ పథకం యొక్క ప్రస్తుత పరిస్థితి దాని పరిధి మరియు కార్యాచరణ వివరాలను తెలియజేయాలని ఇప్పటివరకు పైలట్ దశలో ఉన్న రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాలు మరియు కాపాడిన మరియు పరిష్కరించబడిన క్లెయిమ్ ల పరంగా సాధించిన ఫలితాలు,అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంను ఈ పథకం కింద చేర్చారా లేక చేర్చడానికి ప్రతిపాదించినట్లయితే వాటి వివరాలను తెలపాలని,దేశవ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం ఊహించిన కాలక్రమం తెలియజేయాలని కోరారు. ఈ అంశాలపైన రోడ్డు రవాణా మరియు హైవేల మంత్రి నితిన్ జైరామ్ గడ్కారి లిఖితపూర్వక వివరణ ఇచ్చారు.

# కోరం లేక బి.కొత్తకోట ఎంపీపీ ఎన్నిక వాయిదా

### - రిటర్నింగ్ అధికారి మదనపల్లె డీఎల్డీఓ బి.అమరనాథ్ రెడ్డి వెల్లడి

బి.కొత్తకోట,మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా,బి.కొత్తకోట మాజీ ఎంపీపీ లక్షినరసమ్మను వైసీపీ ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి తొలగించడంతో ఇంచార్జ్ ఎంపీపీగా సూరపువారిపల్లి ఎంపీటీసీ రాధా ప్రదీప్ రెడ్డిని తాత్కాలిక ఎంపిపిగా నియమించారు.బుధవారం ఎంపీపీ ఎన్నిక ఉన్నందున ఎంపీటీసీలు ఎవరూ హాజరు కాకపోవడంతో గురువారం ఎంపీపీ ఎన్నిక నిర్వహించే విధంగా వాయిదా పడింది.ఈ ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా మదనపల్లె డీఎల్డీఓ బి.అమరథ్ రెడ్డి హాజరయ్యారు.





## స్క్రీనింగ్ పరీక్షలతో క్యాన్సర్ వ్యాధిపై విజయం సాధ్యం

### – డీఎం అండ్ హెచ్ఓ లక్ష్మీనరసయ్య వెల్లడి

మదనపల్లె,మేజర్ న్యూస్ : క్యాన్సర్ వ్యాధిపై విజయం స్క్రీనింగ్ పరీక్షలతో సాధ్యమని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ లక్ష్మీనరసయ్య అన్నారు.ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి కార్యాలయం నుండి ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంపై అవగాహనా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ఓ మాట్లాడుతూ ఆరోగ్యకర జీవనసైలి,ప్రవర్తనతో క్యాన్సర్ జబ్బును నియంత్రించవచ్చున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ ఏడాది దాదాపు 35 వేల క్యాన్సర్ కేసులు కొత్తగా నమోదు అవుతున్నాయన్నారు.అన్నమయ్య జిల్లాలో ఇప్పటికే గత ఏడాది నవంబర్ 15 నుండి ఇంటింటి క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం ఎన్సీడి 4.0 నిర్వహిస్తున్నామన్నారు.అనంతరం జిల్లా ఎన్.సి.డి.ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శివప్రతాప్ మాట్లాడుతూ ఒకే లక్ష్యం ఎన్నో కథలు మేమున్నామని మీకేమి కాదని ఈ ఏడాది థీం ను ఎంపిక చేశామన్నారు. గుట్కా,పోగాకు,మద్యపానం సేవించడం,ఎక్కువగా గర్భ నిరోధక మాత్రలు మింగడం వల్ల,వ్యాధినిరోధక శక్తి క్షీణిస్తుందన్నారు.కొన్ని జన్యు సంబంధ కారణాల వల్ల,ఊబకాయం వల్ల,క్రిమిసంహారక మందులు వాడటం,ఆహారంలో రసాయణాలు వాడటం వల్ల,వాయు కాలుష్యం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు.డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ 14ఏళ్లు నిండిన అమ్మాయిలకు భవిష్యత్తులో గర్భశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా ఇమ్యూనిటీ పెంచడానికి హెచ్.పీ.వి వ్యాక్సిన్ ఇవ్వాలని, ఇప్పటికే క్షేత్ర స్థాయిలో సిబ్బందికి శిక్షణ ఇచ్చామని,తొందరలో వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు.ముందస్తు పరీక్ష ద్వారా క్యాన్సర్ ను నివారించవచ్చని,ఆరోగ్య కరమైన జీవనశైలీ పాటిద్దాం,ప్లాస్టిక్ ని నిషేదిద్దాం,క్యాన్సర్ ను నివారిద్దాం,క్యాన్సర్ పట్ల భయాన్ని వీడి అవగాహన పెంచుకుందాం,వదిలేద్దాం జంక్ ఫుడ్స్,ప్రాసెస్డ్ ఫుడ్,ఉప్పు,చక్కర, మైదా,ఆయిల్, కారం తగ్గించుకుందాం క్యాన్సర్ ను నివారిద్దాం అంటూ నినాదాలు పట్టణ పురవీధుల్లో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు.అనంతరం జ్ఞానాంబికా డిగ్రీ కళాశాలలో ప్రపంచ కాన్సర్ దినంపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా టి.బి.అధికారి డాక్టర్ రాధిక,ఏ.ఓ.మధుసూదన్ రెడ్డి,10 4నోడల్ అధికారి డాక్టర్ శ్రీధర్,డి.ఎమ్.ఓ రామచంద్ర రెడ్డి,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ,కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జాలా సుమంత్, వీరపోగు రవి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** విద్యార్థి నాయకులను కిడ్నాప్ చేసిన తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి బౌన్సర్లను అరెస్టు చేయాలని బుధవారం ఎస్ఎఫ్ఐ పోరుమామిళ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నిరసన కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జాలా సుమంత్, వీరపోగు రవి నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి నగరంలో ఉన్న మోహన్ బాబు యూనివర్సిటీలో ఫీజుల దోపిడీ అరికట్టాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టి వెళ్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ జిల్లా నాయకులు వినోద్ లను మోహన్ బాబు యూనివర్సిటీ సంబంధించిన బౌన్సర్లు దాదాపు 40 మంది విద్యార్థి నాయకుల పైన దాడి చేసి కిడ్నాప్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. తక్షణమే బౌన్సర్ల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి ఈ సంఘటనకు బాధ్యులైన మోహన్ బాబును అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థులకు డబ్బులు వెనక్కి ఇవ్వకుండా సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్నారని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి 16 లక్షల రూపాయలు ఈ మధ్యకాలంలోనే యూనివర్సిటీకి జరిమానా విధించింది అన్నారు. విద్యార్థులకు విద్యార్థి సంఘం నాయకులకు ఏమాత్రం ప్రాణహాని జరిగిన అందుకు మోహన్ బాబే పూర్తిగా బాధ్యత వహించాలని హెచ్చరించారు.రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి మోహన్ బాబు యూనివర్సిటీలో ఇంత జరుగుతున్న ఏమాత్రం పట్టించుకో లేదన్నారు.తక్షణమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ సంఘటన పైన తీసుకోవాలని అదేవిధంగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న విద్యార్థి నాయకుల పైన దాడులు చేసి కిడ్నాప్ చేసిన మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీ వద్ద ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పోరుమామిళ్ల మండల్ నాయకులు కౌశిక్, బన్నీ, రఘు, సన్నీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## దేవళంపేటలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

సంబేపల్లి మేజర్ న్యూస్ : సోమవరం గ్రామం, దేవులంపేట ఎంపీపీ స్కూల్ నందు రూ.4 లక్షల నిధులతో నూతన బోరు మరియు మోటార్ బిగించి గ్రామంలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం జరిగిందని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం కొత్తగా ఏర్పాటు చేసిన బోరును ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూగత ఎన్నో ఏళ్లుగా దేవలంపేట గ్రామంలో మంచినీటి సమస్య ఉందని ఆ గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. దీంతో వెంటనే బోరు వేయించి మోటార్ బిగించి గ్రామానికి నీటిసరఫరా చేశామన్నారు. నీటి సమస్య పరిష్కరించడంతో దేవళంపేట గ్రామ ప్రజలు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### రాయచోటి నుంచి పెద్దబిడికి పెద్దబిడికి నుంచి పీలేరు వరకు బస్సు సౌకర్యం

బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బంది పడుతున్నామని రాయచోటి నుండి పెద్ద బిల్ కి కి పెద్ద బిడికి నుండి పీలేరుకు బస్సు సౌకర్యం కల్పించాలని బంజారా మహిళల కోరారు. స్పందించిన మంత్రి వెంటనే ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి ఈ సమస్య వెంటనే పరిష్కరించాలని వారికి మౌఖిక ఆదేశాలు జారీ చేశారు.

## సూర్యఘర్ పథక నిర్దేశిత లక్ష్యాలను పూర్తిచేయాలి

### – జిల్లాలో జాతీయ,రాష్ట్ర రహదారుల పనులు వేగవంతం చేయాలి

### – అన్నమాయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో కేటగిరీల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని,జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో జాతీయ,రాష్ట్ర రహదారుల పనులు వేగవం తం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మదనపల్లి కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో విద్యుత్ శాఖ,రహదారులు భవనాల శాఖ,జాతీయ రహదారుల శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీ రింగ్ శాఖ,గ్రామీణ నీటి సరఫరా శాఖ,ప్రజా రోగ్య ఇంజనీరింగ్ తదితర ఇంజనీరింగ్ శాఖల పనుల పురోగతిపై సమీక్ష సమావేశా న్ని నిర్వ హించారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖపై సమీక్ష సందర్భంగా ఏపీ ఎస్పీడీసీఎల్ శాఖ జిల్లా అధికారి ప్రధానమంత్రి సూర్యఘర్ బిజిలి యోజన,ప్రధానమంత్రి కుసుం,ఆర్.డిఎస్ఎస్ తదితర కార్యక్రమాల కింద చేపడుతున్న పనులపై జిల్లా కలెక్టరుకి వివిధ అంశాలను వివరించారు.ఎస్సీ,ఎస్టీ కేటగిరి వారికి సంబంధించి జిల్లాలో 12242 రిజిస్ట్రేషన్ లను స్వీకరించామని,వీటి పనులు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని తెలుపగా,జిల్లా కలెక్టర్ సంబంధిత ఏజెన్సీలతో మాట్లాడి వెంటనే సోలార్ ప్యానల్ లను ఇన్స్టాలేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు.జూనియర్ లైన్మెన్లకు లక్ష్యాలను నిర్దేశించి నిర్దిష్ట సమయంలోగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.పీఎం కుసుం పథకంలో జిల్లాలోని అన్ని మండలాలను సమీక్షించుకొని పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.ఆర్డీఎస్-ఎస్ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని గ్రామాలకు 24 గంటల విద్యుత్ సరఫరా జరిగేలా విద్యుత్ ఫీడర్ల నిర్మాణం జరుగుతోందని విద్యుత్ శాఖ అధికారి జిల్లా కలెక్టరుకి వివరించారు.ఈ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ వచ్చే పది రోజులలో పూర్తి చేయవలసిన లక్ష్యాలను నియోజకవర్గాల వారీగా అధికారులకు కేటాయించారు.రహదారులు,భవనాల శాఖపై సమీక్ష సందర్భంగా ఆ శాఖ జిల్లా అధికారి అన్నమయ్య జిల్లాలో మదనపల్లి,పీలేరు, తంబళ్లపల్లి,రాయచోటి,పుంగనూరు,నియోజకవర్గాలకు సంబంధించి ఈ నెల చివరిలోగా 1652 కిలోమీటర్లలో గుంతలు లేని రహదారులు,రహదారుల పునరుద్ధరణ, రహదారుల పనులను పూర్తిచేస్తామని జిల్లా కలెక్టరుకి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీలేరు నియోజక వర్గంలో కలకడ – గుర్రంకొండ రహదారి పునరుద్ధరణ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ పనులను ఈనెలఖరిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.నిమ్మనపల్లి,వాయల్పాడు,గుర్రంకొండ,గాలివీడు రహదారి పనులు పురోగతిలో ఉన్నాయని జిల్లా కలెక్టరుకి వివరించారు.పుంగనూరు నియోజకవర్గానికి సంబంధించి పుంగనూరు – సంకరాయల పేట, కలికిరి-సదుం రహదారి పనులను వెంటనే ప్రారంభ మయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారు లను ఆదేశించారు.జాతీయ రహదారులపై సమీక్ష సందర్భంగా రాయచోటి వేంపల్లి,రాయచోటి లక్కిరెడ్డిపల్లి, మదనపల్లి పీలేరు జాతీయ రహదారుల పెండింగ్ పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూసేకరణ పనులలో నష్టపరిహారం చెల్లించాల్సిన అంశంలో ఏమైనా పెండింగ్ ఉంటే వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖపై సమీక్షిస్తూ పల్లె పండుగ పనులలో భాగంగా బీటీ రోడ్ల నిర్మాణం,సిసి రోడ్ల నిర్మాణం,ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకంలో రహదారుల నిర్మాణం, ఎంపీ లాడ్స్ పథకం కింద జిల్లాలో చేపట్టిన పలు పనులు,అంగన్వాడీ కేంద్రాలు, గ్రామీణ ఆరోగ్య క్లినిక్లకు సంబంధించిన పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామీణ నీటి సరఫరా శాఖపై సమీక్ష సందర్భంగా జిల్లా పరిషత్ గ్రాంట్,జలజీవన్ మిషన్,తదితర పథకాల క్రింద చేపడుతున్న పనులపై గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి పలు అంశాలను జిల్లా కలెక్టరుకి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో నిర్మిస్తున్న కమ్యూనిటీ పారిశుధ్య కేంద్రాలు,జలజీవన్ మిషన్ పథకంలో వాటర్ గ్రిడ్ పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రారంభం కాని పనులు వెంటనే ప్రారంభిం చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రజా ఆరోగ్య ఇంజనీరింగ్ శాఖ పై సమీక్ష సందర్భంగా ఆ శాఖ జిల్లా అధికారి,మదన పల్లి పట్టణంలో అమృత్ 2.0 పథకం కింద వివిధ రకాల పనులను చేపట్టామని జిల్లా కలెక్టరుకి వివరించారు. దీనిపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత పనులను కాంట్రాక్టర్లతో సమన్వయం చేసు కొని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషను పై సమీక్షిస్తూ ప్రధానమంత్రి ఉష,కేజీబీవీ పాఠశాలలు,సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు,వెనుకబడిన తరగతుల పాఠశాల లలో చేపట్టిన వివిధ రకాల పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కడప డిసిసిబి చైర్మన్ మంచూరు

అట్లూరు, మేజర్ న్యూస్: తిరుమల కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని బుధవారం కడప డిసిసి బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఉదయం శ్రీవారి ఆలయంలో దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించు కున్నారు దర్శనానంతరం ఆయన మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో డిసిసి బ్యాంకు చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన శుభవేళ స్వామివారి దీవెనలను ఆశీస్సులు తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో డిసిసి బ్యాంకు చైర్మన్ గా నాకు ఉన్నత స్థానాన్ని కల్పించిన సందర్భంగా ఆయనకు ధన్యవాదాలు తెలిపారు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ల సారథ్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇలాగే ముందుకు కొనసాగాలని కోరారు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఇరువురు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని ఏమాత్రం తగ్గకుండా నాకు ఇచ్చిన పదవికి తెలుగుదేశం పార్టీకి అహర్నిశలు కష్టపడి పని చేస్తానని పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రమణారెడ్డి సీనియర్ నాయకులు గోడి రమణారెడ్డి, బి కోడూరు మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, నీటి సంఘం వైస్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి , రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్యకరమైన ఆహారం - క్యాన్సర్‌కి కవచం

**- డాక్టర్ మేరీ సుజాత**

కమలాపురం మేజర్ న్యూస్ : ఆరోగ్యకరమైన ఆహారం క్యాన్సర్ కవచం లాంటిదని డాక్టర్ మేరీ సుజాత తెలిపారు మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవము పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పెద్ద చెప్పలి యందు క్యాన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ నివారణలో ఆరోగ్యకరమైన ఆహారం పండ్లు, కూరగాయలు, పాలు, ధాన్యాలు వంటి సమతుల ఆహారం తీసుకోవాలనారు,జంక్ ఫుడ్, అధిక కొవ్వు, పొగాకు, మద్యపానం వంటి హానికర అలవాట్లను దూరంగా ఉంటూ, మరియు హానికర అలవాట్ల నుండి దూరంగా ఉండలన్నారు, చిన్న వయసులోనే ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందితే భవిష్యత్తులో క్యాన్సర్ రోగాల నుండి రక్షణ పొందవచ్చని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలతోనే కాకుండా ఆరోగ్యంపై కూడా అవగాహన కలిగి ఉండాలనారు సరియైన ఆహారపు అలవాట్లు కలిగి శరీరానికి తగిన వ్యాయామంతో ఈ వ్యాధిని దరిచేరనీయకుండా చూసుకోవచ్చు అని తెలిపారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్,కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది జయలక్ష్మి, శాంతమ్మ, సుబ్బరాయుడు, ఓబులమ్మ పాఠశాల ఉపాధ్యాయులు రామచంద్రయ్య, అబ్రహం సునీల్, లక్ష్మీదేవి, లక్ష్మీ ప్రసన్న,సంపత్ కుమార్, ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్టార్టప్ కడప సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



కడప, మేజర్ న్యూస్;బుధవారం రాత్రి కడప ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో నిర్మణంలో ఉన్న పి-4 "స్టార్టప్ కడప" సెంటర్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. నాణ్యతలో ఎలాంటి రాజీలేకుండా పనులు వేగవంతంగా పూర్తిచేయాలని ఈ సందర్భంగా సంబందిత ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ద్విచక్ర వాహనం చోరీ చేసిన బాలుడు అరెస్ట్

కడప క్రైమ్ మేజర్ న్యూస్: కడప నగరం చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహన దొంగతనాలకు పాల్పడిన బాలుడు పై కేసు నమోదు చేసి అతని అరెస్ట్ చేసి జువెనైల్ హోమ్‌కు తరలించినట్టు చిన్న చౌక్ సిఐ తెలిపారు. వివరాలకు వెళ్తే కడప వివేకానంద నగర్ మరియు మారుతీ నగర్‌లో హోండా ఆక్టివా స్కూటీ లను దొంగలించారని ఫిర్యాదు చేయడంతో బాలుడు కదలికలపై నిఘ ఉంచి బుధవారం ఉదయం కడప రింగ్ రోడ్డులో గల దేవుని కడప ఆర్చ్ సమీపంలో సదరు బాలుడిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి రెండు స్కూటీలను స్వాధీనం చేసుకున్నామని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# రాయలసీమకు తీరని ద్రోహం చేసింది జగన్మోహన్ రెడ్డే..

**- రాష్ట్ర ఖాదీ , గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కే కే చౌదరి**



చిట్వేలు,మేజర్ న్యూస్;రాయలసీమకు ఐదేళ్లపాటు తీరని ద్రోహం చేసింది మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని, ఇప్పుడు దీక్షల పేరుతో డ్రామాలు చేస్తుంటే హాస్యాస్పదంగా ఉందనీ రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అమరావతి రూపకర్త రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 19 నెలలోనే రాయలసీమకు ఎనిమిది వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టుల కోసం ఖర్చు చేయడం కనిపించలేదా, 3780 కోట్లు ఖర్చు చేసి హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి 190 రోజుల్లో 40 టిఎంసిల నీటిని తరలించిన రికార్డు కూటమి ప్రభుత్వం మా ముఖ్యమంత్రి ది. కూటమి ప్రభుత్వ పాలనలో రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులు చెరువులు కళకళలాడుతున్నాయి. దాదాపు 464 టీఎంసీలు నిల్వ సామర్థ్యానికి గాను నేడు 366 టీఎంసీల నీరు రాయలసీమ ప్రాజెక్టులో నిలువ చేసిన రికార్డ్ మన ముఖ్యమంత్రి ది. 1983లో అన్న ఎన్టీఆర్ సీఎం గా రాయలసీమ కరువు సమస్యకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా చర్యలు ప్రారంభిస్తే, ఆ లక్ష్యాన్ని పూర్తిచేసే దిశగా నేడు చంద్రబాబు ప్రాజెక్టులను రూపకల్పన చేసి అమలు చేస్తున్నారు. తెలుగు గంగ ప్రాజెక్టు, హంద్రీనీవా సుజల స్రవంతి, గాలేరు నగిరి సుజల స్రవంతి, వెలుగోడు, రిజర్వాయర్ ,కేసీ కెనాల్, ఎస్ఆర్బిసి బ్రహ్మ సాగర్ వంటి ప్రతి ప్రాజెక్టు వెనుక స్వర్గీయ ఎన్టీఆర్ ముఖ్యమంత్రి ,చంద్రబాబు సంకల్పం నిబద్ధత కనిపించడం లేదా, కానీ మీరు కృష్ణా నదిలో మిగులు జలాలు కోరబోమని వైయస్సార్ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు లేఖ రాసి రాయలసీమ రైతుల గొంతు నొక్కితే ,అప్పర్ భద్ర నిర్మిస్తున్న ఏమాత్రం పట్టించుకోలేదు.

కృష్ణా జలాలు 512 టీఎంసీల నీటిని కెసిఆర్ తో ఒప్పించి చంద్రబాబు సంతకం చేయించి సాధిస్తే, సెక్షన్ 3 పైన చర్చించేలా జగన్ రెడ్డి అపెక్స్ కౌన్సిల్లో వాదనలు వినిపించకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారు. నేడు తెలంగాణ ప్రభుత్వం నీటి కేటాయింపులపై డిమాండ్ చేస్తుంటే జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్య ధోరణి దేనికి అర్థం అన్నారు.

గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో 102 సాగునీటి ప్రాజెక్టులను జగన్ రెడ్డి రద్దుచేసి సీమను ఎడారి చేయడమే కాకుండా రాయలసీమ ఎత్తిపోతల పథకానికి ఎలాంటి అనుమతులు లేకపోయినా 3825 కోట్లు అంజన వ్యయంతో ప్రారంభించి 900 కోట్లు మట్టి పనులు చేసుకొని బిల్లులు చెల్లించుకున్నారు. గత పాలకులు 12 లక్షల కోట్ల బడ్జెట్లో కేవలం 2000 కోట్లే రాయలసీమకు ఖర్చు చేయడం జరిగింది. 2014 -19 లో చంద్రబాబు ప్రభుత్వం సుమారు 12011 కోట్లు మరియు ఈ 19 నెలల్లో 8 వేల కోట్లు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేసింది. జగన్ కేవలం ఇసుక దోపిడీకి పాల్పడి అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి సుమారు 39 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన ఘనత మీది కాదా, పించా డ్యాం దెబ్బతిని అలగనూరు ప్యాకేజీ జలాశయం గట్టు క్రిందికి కుంగిపోవడం జరిగింది చూడలేదా, అందుకుగాను 2021 నుండి నీటి విడుదల ఆపివేయబడింది. అది మర్చిపోయారా, గాలేరు -నగిరి ప్రాజెక్టుకు కీలకమైన గోరుకల్లు జలాశయం నిర్వహణ ప్రమాదంలో పడగా, ఐదు సంవత్సరాలలో ఒక్క రూపాయి కూడా జగన్ ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు .జలాశయం నిర్వహణ గాలికి వదిలేయడంతో ప్రాజెక్టు మరమ్మత్తులకు నిధులు ఇవ్వకపోగా తుంగభద్ర డ్యాం 19వ క్రెస్ట్ గేట్లు కొట్టుకుపోవడం చూడలేదా. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చొరవతో క్రాస్ ప్రోగ్రాం లాగా పనులు చేసి కేవలం ఐదు రోజుల్లో గేట్లను మరమ్మత్తు చేయించిన ఘనత మా ప్రభుత్వానికే దక్కింది. దీని ద్వారా సుమారు 40 టీఎంసీలు నీటిని కాపాడగలిగాం. ప్రతి సంవత్సరం సముద్రంలోకి వృధాగా పోతున్న నీటిని సుమారు 3000 నుండి 200 టీఎంసీల నీటిని ఎత్తిపోయడం ద్వారా రాయలసీమ శాశ్వత అవసరాలను తీర్చాలని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది. సాగునీటి విషయంలో ఇలాంటి ఘన చరిత్ర కలిగిన ముఖ్యమంత్రి రాయలసీమను రతనాల సీమగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నారనీ తెలియజేశారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

**డీఆర్వో విశ్వేశ్వర నాయుడు**



కడప,మేజర్ న్యూస్; జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సజావుగా, ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఇంటర్మీడియట్ పబ్లిక్ థియరీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై డీఆర్వో విశ్వేశ్వర నాయుడు.. సంబంధిత శాఖల అధికారులతో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం.. ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం కోర్సులకు సంబంధించి ఫిబ్రవరి 23వ తేదీ నుండి మార్చి 24వ తేదీ వరకు పబ్లిక్ థియరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా తేదీల్లో ఉదయం 9 నుండి 12 వరకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 62 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఆయా కేంద్రాల వద్ద గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయాలనీ పోలీస్, రెవిన్యూ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని, నిరంతరాయ విద్యుత్ సరఫరాకు తగిన చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుం దన్నారు. పరీక్షా కేంద్రాల దగ్గర జిరాక్స్ షాపులను పరీక్ష సమయంలో మూసివేయాలని, కేంద్రాల వద్ద తగిన వైద్య సహాయం అందించాలని, అన్ని పరీక్షా కేంద్రాల వద్ద తాగు నీటిని ఏర్పాటు చేయాలనీ మున్సిపల్ అధికారులకు, అత్యవసర మందులతో పాటు ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకుని ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుటకు తగిన బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద తాగునీరు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని, కేంద్రాల వద్ద శుభ్రత చర్యలు చేపట్టాలనిన్నారు. పరీక్ష ప్రారంభానికి అర్ధ గంట ముందు నుండి పరీక్ష పూర్తయ్యే వరకు విద్యుత్ నిరంతరాయంగా సరఫరా చేయాలని, విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పరీక్ష సమయాల్లో విద్యార్థులకు రవాణా వ్యవస్థ అనుకూలంగా ఉండేలా బస్సులను అన్ని రూట్లలో నడపాలని, పరీక్ష పూర్తి అయ్యాక కూడా బస్సు సౌకర్యం ఉండేలా చూడాలని ఆర్.టి.సి అధికారులకు ఆదేశించారు.

ఆర్.ఐ.ఓ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ.. ఈ పరీక్షలకు 17100 ప్రథమ సంవత్సర విద్యార్థులు, 16564 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు హాజరవుతారన్నారు. విద్యార్థులు సహాయం కొరకు కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08562 244171 కు ఫోన్ చేయవచ్చన్నారు. థియరీ పరీక్షలు సజావుగా నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకున్నట్టు తెలియజేశారు. సమావేశంలో డిపివో రాజ్యలక్ష్మి, కడప డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఏపిఎస్ ఆర్.టి.సి, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు పరీక్షల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.